నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com   అక్షరనిజం నగరనిజం   తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 273 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 22 ఆదివారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# జమీందార్లు, భూస్వాములకు రైతుబంధు ఇవ్వాలా?

## రాళ్లు, రప్పలు, గుట్టలు, పుట్టలకు రైతుబంధు ఇచ్చింది...గత బిఆర్‌యస్ ప్రభుత్వం

**గజ్వేల్‌లో రాజీవ్ రహదారి, ఆమనగల్ శ్రీశైలం రోడ్డుకూ..**
**గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతుబంధు రూపంలో ఖర్చు చేసింది**
**అందులో రూ.22,606 కోట్లు రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకూ ఇచ్చారు**
**జమీందార్లు, భూస్వాములకు రైతుబంధు ఇవ్వాలా?**
**వాళ్లు ఇచ్చినట్లు మేమూ ఇస్తే ప్రతిపక్షంలో ఉంటాం**
**పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ రూ.27 వేల కోట్లే..**
**రైతు ఆత్మహత్యల్లో తెలంగాణది రెండోస్థానం**
**అసెంబ్లీలో రైతు భరోసాపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 21 (నగరనిజం): గత ప్రభుత్వం రాళ్లు, రప్పలు, గుట్ట లు, పుట్టలకు రైతుబంధు ఇచ్చిందని, ఆఖరికి రహదారులకు కూడా రైతుబంధును ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. క్రషర్లకు, రియల్ ఎస్టేట్ భూములకు, లేఅవుట్లకు కూడా రైతుబంధు కింద నిధులిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతు బంధు రూపంలో ఖర్చుచేస్తే, అందులో దాదాపు రూ.22 వేల కోట్లు అనర్హులకు ఆయాచిత లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. శాసనసభలో రైతు భరోసాపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రైతు భరోసాను తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించిందన్నా రు.రైతు భరోసాపై నిర్ణయాల్లో ప్రధాన ప్రతిపక్షం సలహాలు తీసుకుని విధివిధానాలను ముందుకు తీసుకెళ్లాలని తాము భావిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా.. రైతులను ఆదుకునేందుకేనన్నారు. రైతు భరోసా అమ లు విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని, దాన్ని పారదర్శకంగా చేపడతామని తెలిపారు. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం ఎప్పు డూ ముందుంటుందని పేర్కొన్నారు. రైతులను ఆదుకోవాలనేదే తమ ఆలోచన అని అన్నారు.

### నకిలీ పట్టాలకు కూడా..

గత ప్రభుత్వం పదేళ్లలో రూ.72,817 కోట్లు రైతు బంధు రూపంలో ఖర్చు చేసిందని, అయి తే సాగులో లేని భూములకు, గుట్టలు, లే-అవుట్లకు, నేషనల్ హైవేస్‌కు కూడా రైతు బంధు ఇచ్చారని సీఎం మండిపడ్డారు. రూ. 72,817 కోట్లలో దాదాపు రూ. 22 వేల 606 కోట్లు అనర్హులకు ఇచ్చారని వివరించారు. ఇప్పుడు కూడా రాళ్లకు, గుట్టలకు, రహదారులకు రైతు భరోసా ఇద్దామా అన్నారు.గతంలో గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని రాజీవ్ రహదారికి, రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ ప్రాంతంలో శ్రీశైలం రోడ్లకు కూడా రైతుబంధు ఇచ్చారని తెలిపారు. క్రషర్ యూనిట్లకు, మైనింగ్ భూములకు కూ డా రైతుబంధు ఇచ్చారని పేర్కొన్నారు. వాళ్ల అనుయాయులు కొందరు నకిలీ పట్టాలతో కూడా రైతుబంధు పొందారని పేర్కొన్నారు.

### వేలాది కోట్లు కొల్లగొట్టారు..

హైదరాబాద్ చుట్టుపక్కల 50 కి.మీ పరిధి లో 70 నుంచి 80 శాతం వ్యవసాయం చేయడం లేదని, కానీ గతంలో హైదరాబాద్ చుట్టు పక్కల 3 కోట్ల ఎకరాలకు డబ్బులు ఇచ్చుకుం టూ వెళ్లారని సీఎం తెలిపారు. 80 వేల పుస్తకాలు చదివిన మేధస్సుతో రైతు భరోసాపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సూచనలు ఇస్తారని తాము భావించామని, కానీ ఆయన సభ కు రావడంలేదన్నారు.వాళ్లు ఇచ్చారు కాబట్టి మమ్మల్ని కూడా గుట్టలు, రియల్‌ఎస్టేట్ వాళ్లందరికీ ఇవ్వాలని కేటీఆర్ అంటున్నారని తెలిపారు. వాళ్లు ఇచ్చినట్లు తామూ ఇస్తే మేం ప్రతిపక్షంలో ఉంటామన్నారు.

### వాళ్లను ఆదర్శంగా తీసుకోవాలా?..

తాము వాళ్లను ఆదర్శంగా తీసుకోమంటున్నారని, వాళ్లను ఆదర్శంగా తీసుకుంటే వాళ్ల లాగే తాము అధికారపక్షంలో ఉండమని సీఎం అన్నారు. రైతు సంక్షేమమే తమకు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. సభలోకి వస్తే సమాజం ముందు తల దిం చుకోవాల్సి వస్తుందనే ఆలోచనతో ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదేమో నని ఎద్దేవా చేశారు.

### ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానం..

2019లో తాను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్‌లో రైతు ఆత్మహత్యలపై అడిగిన ప్రశ్నకు నాడు సభలో సమాధానం ఇచ్చారని, అయితే ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. 2014, 2015, 2016కు సంబంధించి రైతు ఆత్మహత్యల వివరాలను ఆయన సభలో వెల్లడించారు.ఏపీలో 2014లో 160 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, 2015లో 516 మంది, 2016లో 239 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని సీఎం తెలిపారు. మహారాష్ట్రలో దేశంలోనే అత్యధికంగా 2014లో 2568 మంది, 2015లో 3030 మంది, 2016లో 2550 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇక బీఆర్ఎస్ హ యాంలో తెలంగాణ రాష్ట్రం రైతు ఆత్మహత్య ల్లో రెండో స్థానంలో నిలిచిందన్నారు.తెలంగాణలో 2014లో 898 మంది, 2015లో 1358 మంది, 2016లో 632 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. మనకంటే అత్య ధిక జనాభా ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇన్ని ఆత్మహత్యలు జరగలేదన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లో 2014లో 63 మంది, 2015లో 145 మం ది, 2016లో 69 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.తెలంగాణ ధనిక రాష్ట్రం, మిగు లు రాష్ట్రంలో ఇన్ని ఆత్మహత్యలు జరగడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ వాళ్లు తలదించుకు ని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.

### పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ రూ.27 వేల కోట్లే..

రైతులకు వాస్తవాలు తెలుసు కాబట్టే వాళ్ల కు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టారని ఆయన విమర్శించారు. 2014లో లక్ష రుణమాఫీ చేస్తామన్నారని పేర్కొన్నారు. ఐదేళ్లలో రూ.లక్ష రుణమాఫీకి వాళ్లు ఖర్చు చేసింది రూ.16,143 కోట్లు.. అది కేవలం మిత్తికే సరిపోయిందన్నా రు.రెండోసారి అధికారంలోకి వచ్చాక వీళ్లు చేసిన రుణమాఫీ రూ.11, 909 కోట్ల 31 లక్షలు మాత్రమే అన్నారు. ఇందులోనూ రూ.8,515 కోట్లు మిత్తికే సరిపోయిందని, బీఆర్ఎస్ చేసిన రుణమాఫీ కేవలం రూ.3384 కోట్లు మాత్రమే నని అన్నారు. ఇలా పదేళ్లలో వారు చేసిన రుణమాఫీ కేవలం రూ.27వేల కోట్లు మాత్రమే అన్నారు.

### 27 రోజుల్లో 20,616 కోట్లు మాఫీ ..

తమ ప్రభుత్వం వచ్చిన 27 రోజుల్లో దేశం లో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 25,35,963 మంది రైతులకు రూ.20,616 కోట్లు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకున్నామని సీఎం చెప్పారు. ఇది తమ గొప్పతనం గా మేం అనుకోవడంలేదని.. ఇది మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు.రైతు రుణమాఫీకి 11.12.2018 నుంచి 9.12.2023 ఐదేళ్ల మధ్య రైతుల లోన్స్ మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని సీఎం చెప్పారు. వాళ్లు ఎగ్గొట్టినవి, బకాయిలు పెట్టినవి తాము పరిగణలోకి తీసుకోలేదన్నారు. ఆనాడు రైతులకు ఇవ్వడానికి 8 వేల కోట్లు కూడా లేవని చెప్పి ఇప్పుడు రైతుల కోసమే బతుకుతున్నట్టు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఇలా బాధ్యత లేకుం డా మాట్లాడటం సమంజసమేనా? అన్నారు. మాట తప్పని, మడమ తిప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆనాడు కేసీఆర్ లోక్‌సభలో లేకపోయినా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన గొప్ప నాయ కురాలు సోనియా గాంధీ అన్నారు. సోనియా దగ్గరికి వెళ్లి బొక్కబోర్ల కాళ్లపై పడిన సంగతి వాళ్లు మరిచిపోయారని, కృతజ్ఞతలేని మనుషులు బీఆర్ఎస్ నాయకులని అన్నారు.

### రూ.100 కోట్లు అదానీకి తిరిగిచ్చేశాం..

స్కిల్ వర్సిటీ కోసం అదానీ రూ.100 కోట్లు ఇస్తే దానిపై ప్రతిపక్షం నానాయాగీ చేసిందని సీఎం తెలిపారు. ఆ మొత్తాన్ని తిరిగి అదానీకి ఇచ్చేశామని, ఇలా చేయడం రాష్ట్రానికి నష్టమ ని, తనకు కాదన్నారు. పదేళ్లు పాలించి వందేళ్ల విధ్వంసం చేసి వెయ్యేళ్లకు సరిపడా సంపాదించుకున్నారని ఆరోపించారు.బెదిరింపు రాజ కీయాలు చేస్తున్నారన్నారు. ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ, ట్రిపుల్ ఆర్ రోడ్డు, రేడియల్ రోడ్డు, మె ట్రో నిర్మిద్దామని తమ ప్రభుత్వం అనుకుంటుంటే కాళ్లల్లో కట్టె పెడుతున్నారని మండిపడ్డా రు. తనను గెలిపించిన కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు ఉపాధిని కల్పించాలని 1300 ఎకరాల్లో ఫార్మా క్లస్టర్ ఏర్పాటు చేద్దామనుకుంటే కార్యకర్తలను ఉసిగొల్పి అధికారులపై దాడులు చేయించారని మండిపడ్డారు.

### 16 మంది సీఎంలు చేయని అప్పు పదేళ్లలో బీఆర్ఎస్ చేసింది..

75 ఏళ్ల దేశ చరిత్రలో ఉమ్మడి పాలన, ప్రత్యేక రాష్ట్ర పాలనలో చేయని అప్పును పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందని సీఎం వెల్లడించారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు కేవలం రూ. 72 వేల కోట్లు మాత్రమేనన్నారు. కానీ, పదేళ్ల బీఆర్ఎస పాలనలో వారు చేసిన అప్పు రూ. 7.11 లక్షల కోట్లు అని వివరించారు.తాము చేసిన అప్పు రూ.1.27 లక్షల కోట్లన్నారు. ఉమ్మ డి రాష్ట్రంలో నాడు సంవత్సరానికి రూ.6,500 కోట్ల వడ్డీ తెచ్చిన అప్పుకు కట్టేవాళ్లమని, కానీ ఇప్పుడు నెలకే అంతమొత్తంలో కడుతున్న పరిస్థితి వచ్చిందన్నారు. తాము ప్రజల డబ్బులతో ఎక్కడా ఫామ్ హౌజ్‌లు కట్టుకోలేదన్నారు. ధనిక రష్ట్రాన్ని చేతుల్లో పెడితే అప్పుల రాష్ట్రంగా చేశారని మండిపడ్డారు.

### 11.50 శాతం వడ్డీతో అప్పు తెచ్చారు..

కొన్ని బ్యాంకులు రెండు, మూడు, ఐదు శాతం వడ్డీతో అప్పులు ఇస్తున్నా...గత ప్రభు త్వం 11.50 శాతంతో అప్పు తెచ్చి ఆర్థిక మోసానికి పాల్పడ్డారని సీఎం మండిపడ్డారు. దుబాయ్‌లాంటి దేశాల్లో ఈ తరహా మోసాలు చేస్తే నడిరోడ్డుపై ఉరి తీస్తారని విమర్శించారు. అ ప్పులకు వడ్డీలు కట్టలేక తాను ఢిల్లీకు వెళ్లి రిజర్వ్ బ్యాంకు వాళ్లకు వడ్డీ తక్కువ చేయాలని విజ్ఞప్తి చేసుకోవాల్సి వస్తుందన్నారు.గురుకులాల్లో బాలికల హాస్టళ్లలో కనీస వసతులు ఏ ర్పాటు చేయలేకపోయారన్నారు. బాత్రూములకు డోర్లు లేవని, ఇందుకు బీఆర్ఎస్ సిగ్గు పడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభు త్వం వచ్చాక మెస్ చార్జీలను పెంచామని, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కనీసం పరీక్షలను సజావుగా నిర్వహించ లేకపోయారని,

2


K. V. N. REDDY' S SPOKEN ENGLISH INSTITUTE
Plot No-7, H. No-8-2-94/7/A, Road No-10/1
SHAKTHI NAGAR, L.B NAGAR-HYD
3 MONTHS COURSE
RS. 3,000/- Fees
Those who are Interested to Learn English
Contact
040-24122303 / 9390032303
Timings: 9-00AM to 11-00AM & 5-00PM to 7-00PM

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ & హ్యాండీక్రాఫ్ట్ మేళా
ఎగ్జిబిషన్ & సేల్
CHRISTMAS SHOPPING FESTIVAL
డిసెంబర్ 10 నుండి జనవరి 12 వరకు


మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనర్ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, లక్నోచికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి టాయ్స్ మరియు మరెన్నో
వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్
గణేష్ టెంపుల్ దగ్గర, రైతుబజార్ రోడ్, వనస్థలిపురం
Contact: 9533142271
FREE ENTRY
All Debit & Credit Cards Accepted

నగరనిజం
22 ఆదివారం,డిసెంబర్,2024

పేపర్ లీకులు లాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.

### నల్లగొండకు పోదామా?..

నల్లగొండ ప్రజలు బతకలేని పరిస్థితుల్లో ఉన్నారని సీఎం చెప్పారు. మూసీ, ఫ్లోరైడ్ సమస్యలతో ఆ జిల్లా ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. పదేళ్లలో కనీసం 10 కిలోమీటర్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తిచేయలేక పోయారని విమర్శించారు. కాలుష్యం, ఫ్లోరైడ్ నీళ్లతో మహిళలు గర్భం దాల్చడానికి వెనుకడుగు వేస్తున్నారంటే ఆ జిల్లా పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోచ్చున్నారు.'రా నల్లగొండకు పోదాం..అక్కడే ప్రజలను అడుగుదాం' అని కేటీఆర్‌కు సీఎం సవాల్ విసిరారు. 'మునుగోడు, భువనగిరి, నల్లగొండ ఎక్కడికిపోదామో చెప్పు నేను, రాజగోపాల్‌రెడ్డి గన్‌మె న్లు లేకుండా వస్తాం ప్రజలను అడుగుదామని' కేటీఆర్, హరీశ్ రావుకు ఛాలెంజ్ విసిరారు.

### రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కడికైనా వస్తా..

కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తేనే రాష్ట్రానికి నిధులు వస్తాయని సీఎం చెప్పారు. అంతకుముందు పాయల్ శంకర్ మాట్లాడు తూ లేవనెత్తిన పలు అంశాలపై సీఎం సమాధానమిచ్చారు. బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకు పోయి కేంద్ర మంత్రులను కలవడానికి ఎలాం టి భేషజాలు లేవన్నారు. సీఎం పదవి కాదని, బాధ్యతన్నారు. రైతు భరోసాపై ప్రతిపక్షాలు సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

### అబద్ధాల సంఘానికి అధ్యక్షుడు సభకు రాలేదు!

బీఆర్ఎస్ పాలనలో 3 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కానీ బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలోనే రైతుల ఆత్మహత్యలు తగ్గించామని ఆ పార్టీ నేతలు అబద్ధాలు చెప్తున్నారు. అబద్ధాలు చెప్పే సంఘానికి అధ్యక్షుడు అసెంబ్లీకి రాలేదు, ఆ సంఘానికి ఉపాధ్యక్షుడు అసెంబ్లీకి వచ్చారు.

### కేసీఆర్ పదేళ్లు కష్టపడి కూలేశ్వరం కట్టారు!

ప్రత్యేక రాష్ట్రంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇస్తే దివాలా రాష్ట్రంగా మార్చారు. పదేళ్లు కష్టపడి కేసీఆర్ 'కూలేశ్వరం' కట్టారు. రూ.1.50 లక్షల కోట్లు ఖర్చుచేసి కేవలం 50 వేల ఎకరాలకు కాళేశ్వరం నీళ్లిచ్చారు. ఆ రూ. 1.50 లక్షల కోట్లలో రూ.1.02 లక్షల కోట్లు కాంట్రాక్టులకు చెల్లించారు.

నిజాం, బ్రిటీష్, ఖాసీం రజ్వీ తరహాలో బీఆర్ఎస్ వాళ్లు బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. తెచ్చిన అప్పంతా వడ్డీలకే పోతోంది. రూ.1.27 లక్షల కోట్లు తమ వద్ద ఉండి ఉంటే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరు గ్యారెంటీలను అమలు చేసేవాళ్లం. ఆ పాపమంతా బీఆర్ఎస్ వాళ్లదే. సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి

## పోలీసుల మాట ఖాతరుచేయని హీరో అల్లు అర్జున్


## అసలు మానవత్వం ఉందా?

## ఒక్క రోజు జైలుకు పోతే ఆయనను పరామర్శిస్తూ.. సినిమా ఇండస్ట్రీ అంతా నన్ను తిడుతోంది

## చావుబతుకుల్లో ఉన్న బాలున్ని పరామర్శించేందు ఒక్కరూ ముందుకు రాలేదు

## సినిమాలు తీసుకోండి.. వ్యాపారాలు చేసుకోండి

## ప్రాణాలు పోతుంటే ఉపేక్షించం



పుష్ప-2 హీరో, హీరోయిన్, ప్రొడ్యూసర్ ఎవరూ సంధ్య థియేటర్‌కు రావొద్దని పోలీసులు ముందేచెప్పినా వారు వినలేదని, రాత్రి 9.30 గంటల సమయం లో హీరో థియేటర్‌కు వచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తరువాత థియేటర్ నుంచి వెళ్లిపోవాలని హీరోను ఏసీపీ కోరారన్నారు.సినిమా పూర్తయ్యేంతవరకు ఉంటానని హీరో చెప్పినట్లు సిటీ కమి షనర్ తనతో చెప్పారని సీఎం పేర్కొన్నారు. 'థియేటర్ బయట ఉన్న పరిస్థితి దృష్ట్యా డీసీపీ నేరుగా హీరో వద్దకు వెళ్లారు. బయట ఒకరు చనిపోయారు, మీరు వెళ్లిపోవాలని, లేకపోతే పీఎస్‌కు తీసుకెళ్లాల్సి ఉంటుందని హీరోకు చెప్పారు. పోలీసులు పంపించడంతో రాత్రి 12 గంటలకు థియేటర్ నుంచి హీరో బయటకు వచ్చారు.తొక్కిసలాటలో ఓ తల్లి చనిపోయిందని, ఆమె కుమారుడు చావు బతుకుల మధ్య ఉన్నారని తెలిసి కూడా.. పరిస్థితి బాగాలేదని చెప్పినా కూడా వాహనంపైకి ఎక్కి రోడ్ షో చేసుకుంటూ చేతులు ఊపారు.' అని రేవంత్ రెడ్డి తెలిపారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి, ఆమె కొడుకు తీవ్రంగా గాయపడిన ఘటనను అసెంబ్లీలో శనివా రం ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ లేవనెత్తగా సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.'నెలకు రూ. 30వేల చిన్న ఉద్యోగం చేసే తండ్రి.. కొడుకు హీరో అభిమాని అని రూ. 12 వేలు పెట్టి టికెట్లు కొని సినిమాకు వెళ్తే, తన భార్య థియేటర్‌లో చనిపోతే.. కొడుకు చావుబతుకుల మధ్య హాస్పిటల్‌లో కొట్టుమిట్టాడుతుంటే 11 రోజుల వరకు హీరోకానీ, ప్రొడ్యూసర్‌కానీ కనీసం పరామర్శించలేదు. ఇదెక్కడి మానవత్వం. మానవత్వం లేకుండా వ్యవహరించిన వాళ్లను విధి నిర్వహణలో భాగంగా పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్తే ఆయనో భగవత్ స్వరూపుడన్నట్లుగా.. మంత్రిగా పనిచేసిన ఓ వ్యక్తి ట్వీట్ చేశాడు. ఓ వ్యక్తి మరణానికి కారణమైన వాళ్లను స్టేషన్‌కు తీసుకువస్తే దాన్ని కూడా తప్పు పట్టి ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని, ముఖ్యమంత్రిపై నీచమైన భాషతో రాసారు.ఆ సినిమాకు ప్రత్యేక అనుమతులు ఇచ్చాం. మొదటి వారం బెన్ఫిట్ షోలు వేసేందుకు అంగీకరించాం. సినీ పరిశ్రమను ప్రోత్సహించే క్రమంలో ప్రజల ప్రాణాలు పోయినా ఫర్వాలేదంటే ఎలా... ప్రాణాలు తీసినా పొలిటికల్ స్టార్లు, సినిమా స్టార్లపై కేసులు పెట్టవద్దని చట్టం చేస్తే అమలు చేస్తాం. ఈ కేసులో ప్రాణాలు పోయేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వాళ్లపై చట్ట ప్రకారం శిక్షించాల్సిందే.

ఘటన జరిగిన 11 రోజులైనా ఒక్క రూపాయి సాయం చేయలేదు. ఒక్క రోజు జైలుకు పోయి వస్తే ఆయనకు యాక్సిడెంటో కాళ్లు చేతులు పోయినట్లు సినీ ప్రముఖులు కన్నీరు కారుస్తున్నారు. ప్రభుత్వాన్ని, నన్నూ తిడుతున్నారు. తల్లి చనిపోయి 9 ఏళ్ల బాలుడు హాస్పిటల్‌లో కోమాలో ఉంటే ఈ ప్రముఖులు ఒక్కరన్నా పోయి పరామర్శించారా?.హీరో కాళ్లు పోయాయా, కన్ను పోయిందా... చేయి పోయిందా... కిడ్నీలు దెబ్బతిన్నాయా... ఏమైంది. ఇంత మంది పరామర్శిస్తునారు...కానీ ఆ బాలున్ని పరామర్శించేందుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదు. సినీ ప్రముఖులు ఏం ఆలోచిస్తున్నారో, ఏం కోరుకుంటున్నారో నాకు అర్థం కాలేదు. ఇది చాలా సిగ్గుపడాల్సిన విషయం' అని రేవంత్ రెడ్డి అన్నారు.

### రోడ్ షో చేస్తూ..

'నేరుగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసి వెళ్లిపోతే ఈ ఘటన జరిగేదే లేదో నాకు తెలీదు. ఎక్స్‌రోడ్డు చౌరస్తా ముందే నుంచి రూఫ్‌టాఫ్ ద్వారా ఆ చిత్ర బృందం రోడ్ షో చేస్తూ థియేటర్‌కు వచ్చారు. ఆ సమయంలో చుట్టూ ఉన్న ఏడెనిమిది థియేటర్లలో ఉన్న అభిమానులు ఇక్కడికే వచ్చారు. హీరో కారును లోపలకు పంపించేందుకు గేటు తెరిచారు.హీరోను కలిసేందుకు వేలాదిగా జనం ఒకేసారి థియేటర్‌వైపు వచ్చారు. ఆ సమయంలో జరిగిన ఘటనలో రేవతి అనే మహిళ చనిపోయారు. హీరోను చూడాలి.. కలవాలని అభిమానులు రావడంతో.. హీరో వెంట ఉన్న 50, 60 మంది బౌన్సర్లు నెట్టివేయడంతో తోపులాట జరిగింది.ఈ ఘటనలో ఆమె చనిపోయింది.. ఆమె కుమారుడు చికిత్స పొందుతున్నాడు. ఘటన జరిగిన వెంటనే తల్లి, కుమారుడిని రక్షించేందుకు పోలీసులు యత్నించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సంధ్య థియేటర్ యాజమాన్యం ఇచ్చిన లేఖను తిరస్కరించినా... సినిమా హీరో బెన్ఫిట్ షో చూసేందుకు వచ్చారని సీఎం తెలిపారు.

### సినిమా అయిపోయేవరకు ఉంటా..

తల్లి చనిపోయింది... కుమారుడు కూడా చావు నోట్లో ఉన్నాడని తెలిసి హీరోకు చెప్పేందుకు పోలీసులు ప్రయత్నించినా థియేటర్ యాజమాన్యం అనుమతి ఇవ్వలేదని సీఎం తెలిపారు. థియేటర్ సిబ్బంది తీరుపై ఆగ్రహించి చివరకు హీరో వద్దకు పోలీసులు వెళ్లారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. థియేటర్‌లోనే కాకుండా బయట ఉన్న వేలాదిమందిని అభిమానులను నియంత్రించలేక శాంతిభద్రతలు చేజారిపోయాయని లాఠీచార్జి చేయాల్సిన పరిస్థితి ఉందని చెప్పారన్నారు.

### ఆ చట్టం ఉందంటే చెప్పండి నేను అమలు చేస్తాను...

'ఒక్క రోజు జైలుకు పోతే హైకోర్టు వెంటనే లంచ్ మోషన్ తీసుకుని బెయిల్ ఇచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు జైలు గేట్లు తెరిచేందుకు నాకు హక్కు లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఆ సినిమా స్టార్‌ను అర్ధరాత్రి జైలు నుంచి విడుదల చేస్తే మరుసటి నేను అధికారంలో ఉండే పరిస్థితి లేదు. అర్ధరాత్రి 12 గంటలకు జైలు నుంచి విడుదల చేసే చట్టం ఉందంటే చెప్పండి నేను అమలు చేస్తాను.సినిమా వాళ్లకు బాధ్యత ఉందో లేదో నాకు తెలియదు కానీ రాజకీయ పార్టీల నేతలు తమ మిత్రుడిని ఎలా అరెస్టు చేస్తారని నన్ను తిడుతున్నారు. మీకు, మీ దోస్తుకు కొత్త చట్టం ఏదైనా తెస్తే తీసుకురండి. మీ మిత్రుడైతే బారా ఖూన్ మాఫీ అయిపోతుందా. నా కుటుంబమైనా ఎవరికైనా చట్టం ప్రకారమే తాము ప్రభుత్వాన్ని నడిపిస్తాం.అనుమతి లేకుపోయినా సినిమాకు రావడమే కాకుండా రూఫ్ టాప్ వాహనంలో చేతులు ఊపుకుంటూ వెళ్లినా ఆయనకు బెయిల్ లభించింది. సినిమా వాళ్లు మానవత్వం లేకుండా ప్రవర్తించవద్దు. సినిమాలు తీసుకోండి. అన్ని రాయితీలు పొందండి. లాభాలు పొందండి.అన్నీ చేసుకోండి కానీ ప్రాణాలు పోయిన తర్వాత కూడా ప్రత్యేక హక్కులు కావాలంటే నేను సీఎం కుర్చీలో ఉన్నంత వరకు అది సాధ్యం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని మా ప్రభుత్వం వదిలిపెట్టదు' అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### హీరోను పీఎస్‌కు తరలిస్తే తిట్టారు..

హీరోను పీఎస్‌కు తరలిస్తే తనను తిట్టారని... ఘటన తర్వాత 11 రోజులకు పోలీసులు హీరో ఇంటికి వెళ్లారని సీఎం తెలిపారు. కేసు నమోదు అయిందని హీరోకు పోలీసులు చెప్పారని... ఘటనలో ఏ11గా కేసు నమోదు అయిందని చెప్పారని... అప్పుడు పోలీసుల పట్ల అల్లు అర్జున్ దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. విచారణలో భాగంగా హీరోను పోలీసులు పీస్‌కు తీసుకెళ్లారని అన్నారు.హీరోను పీఎస్‌కు తీసుకెళ్తే కొందరు నేతలు తనను తిడుతూ పోస్టులు పెట్టారని తెలిపారు. చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేకుండా, చావుకు కారణమైన వారిని పీఎస్‌కు తీసుకెళ్తే తప్పుపడుతున్నారని దుయ్యబట్టారు. ఈ ఘటనలో ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నించారన్నారు.ఈ ఘటనలో సీఎంను నీచమైన భాషలో తిట్టారని చెప్పారు. సినిమా పరిశ్రమను ప్రోత్సహించాలని టికెట్ల రేట్లు పెంచుకునేందుకు, స్పెషల్ షోలకు అనుమతి ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరణ ఇచ్చారు.

### ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

'సినిమాలు తీసుకోండి.. వ్యాపారం చేసుకోండి.. డబ్బులు సంపాదించుకోండి.. ప్రభుత్వం నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు తీసుకోండి.. షూటింగ్‌కు సంబంధించి ప్రత్యేక అనుమతులు కూడా తీసుకోండి.. కానీ ప్రజల ప్రాణాలు పోతుంటే మాత్రం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు'. అని సినిమా ఇండస్ట్రీకి సీఎం హెచ్చరికలు పంపారు. తాను కుర్చీలో ఉన్నంతవరకు ఇలాంటి ఘటనలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ప్రజల ప్రాణాలు పోయే ఘటనలు జరిగితే ప్రత్యేక మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఈనెల 4న పుష్ప -2 విడుదలవుతుందని, అదే రోజు హీరో, హీరోయిన్, సినీ నిర్మాణ సిబ్బంది వస్తారని బందోబస్తు కావాలని సంధ్య థియేటర్ యాజమాన్యం ఈనెల 2న చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశారని ఆయన తెలిపారు.థియేటర్ రాసిన లేఖకు పోలీసులు ఈనెల 3న రాతపూర్వక సమాధానం ఇచ్చారన్నారు. సంధ్యా థియేటర్‌కు వెళ్లి, వచ్చేందుకు ఒకే మార్గం ఉందని, చుట్టు పక్కల ఇతర థియేటర్లు, రెస్టారెంట్లు ఉన్నాయని అందులో తెలిపారని వివరించారు. సంధ్య థియేటర్ పరిసరాల పరిస్థితుల దృష్ట్యా సెలబ్రిటీలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారని సీఎం అసెంబ్లీలో వెల్లడించారు. వచ్చే జనాలను నియంత్రించడం సాధ్యం కాదని పోలీసులు స్పష్టం చేశారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### చనిపోయినా కొడుకు చేయి వదల్లేదు...

థియేటర్, బాల్కనీ, కింద అంతా పెద్దఎత్తున జనం తరలివచ్చారు. థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో నలుగురు కుటుంబ సభ్యులు వేరువేరుగా అయిపోయారు. రేవతి, శ్రీతేజ్ ఒకవైపు, భర్త, కూతురు మరోవైపు పడిపోయారు. జనాన్ని క్లియర్ చేసి చూస్తే తల్లి కొడుకును తన చేతులతో గట్టిగా పట్టుకుని కనిపించింది.

అప్పటికే ఆమె చనిపోయి ఉన్నా... పోలీసులు వచ్చి ఆమె చేతి నుంచి బాబును తీసేందుకు ప్రయత్నిస్తే రావడం లేదు. చనిపోయినా కూడా ఆమె కొడుకు చేయిని వదల్లేదు. బాబుకు ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. బాబు బ్రెయిన్ డెడ్‌కు గురయ్యారు... అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంత జరిగిందని పోలీసులు చెప్పినా కూడా హీరో అక్కడి నుంచి వెళ్లేందుకు అంగీకరించలేదని ఆయన తెలిపారు.

### చనిపోయారా... అయితే సినిమా హిట్ అవుతుంది

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనలో ఒకరు చనిపోయారు.. ఇద్దరు గాయపడ్డారు.. మీరు ఇక్కడి నుంచి వెళ్లాలని ఆ హీరోకు పోలీసులు తెలిపితే.. అవునా, అయితే సినిమా హిట్ అవుతుందని సదరు హీరో అన్నట్లు తెలిసిందని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ శనివారం నాడు అసెంబ్లీలో తెలిపారు.

రైతుభరోసా స్వల్పకాలిక చర్చ సందర్భంగా ప్రసంగించిన ఆయన, సినిమా చూసేందుకు వచ్చి తల్లి మృతిచెందడం, కొడుకు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయంపై మాట్లాడారు. ఒకరు చనిపోయి.. ఇద్దరు గాయపడినా కూడా సినిమా అయిపోయేంత వరకు ఉండి వెళ్లేటప్పుడు కూడా ఆ హీరో చేతులు ఊపుతూ వెళ్లారని అన్నారు.అలాంటి వారి పట్ల ప్రభుత్వం అనుసరించిన తీరుపై కొందరి ఇది కరెక్టు కాదంటూ మాట్లాడుతున్నారని.. ఇదేం పద్ధతి, వీరికి కనీసం మానవత్వం ఉందా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత హృదయవిదారకమైన ఘటన జరిగినా కనీసం ఆ హీరో వారిని పరామర్శించలేదని అన్నారు. ఓవైపు ప్రాణాలు పోతే ఇంకోవైపు చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ పోవడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనలో ప్రభుత్వం, పోలీసులు తీసుకునే ఎలాంటి చర్యలకైనా ఎంఐఎం పార్టీ మద్దతునిస్తుందని తెలిపారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలుడు త్వరగా కోలుకునాలని తాము ప్రార్థిస్తున్నామని అన్నారు. చనిపోయిన తల్లికి సంతాపం తెలుపుతున్నామన్నారు.

# నేను ఎలాంటి ర్యాలీ తీయలేదు



## థియేటర్‌కు కొద్ది దూరంలో నా కారు ఆగిపోయింది

## తొక్కిసలాట విషయం నేను థియేటర్‌లో ఉన్నప్పుడు తెలియదు

## ఆ ఘటన గురించి మరుసటిరోజే తెలిసింది

## నాకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపం లేదు

## అనుమతిస్తే ఇప్పటికిప్పుడు బాలుడ్ని చూడడానికి వెళ్తా

## మీడియా సమావేశంలో సినీ నటుడు అల్లు అర్జున్

'పోలీసుల అనుమతితోనే నేను సంధ్య థియేటర్ వద్దకు వెళ్లాను. అక్కడ తొక్కిసలాట జరిగిందనే విషయం నాకు మరుసటి రోజు ఉదయం తెలిసింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నేను ప్రయత్నించినప్పటికీ నాకు అనుమతి ఇవ్వలేదు. బాలున్ని చూసే ప్రయత్నం చేయలేదనే మాటలు అవాస్తవం.ఇప్పటికప్పుడు అనుమతిచ్చి నా బాలున్ని చూసేందుకు నేను ఆసుపత్రి కి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను' అని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'పుష్ప 2' సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు.ఈ నేపథ్యంలో శనివారం అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన వ్యవహార శైలిపై వచ్చిన వార్తలను అల్లు అర్జున్ ఖండించారు. తన క్యారెక్టర్‌ను తక్కువ చేసే ప్రయత్నం జరుగుతోందని చెప్పుకొచ్చారు.

### నేను ర్యాలీ తీయలేదు

'నాపై చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. పోలీసుల అనుమతితోనే నేను థియేటర్ వద్దకు వెళ్లాను. నేను అక్కడ ర్యాలీ తీయలేదు. థియేటర్‌కు వెళ్తున్నప్పుడు కొద్దిదూరంలో నా కారు కొంతసేపు ఆగిపోయింది.. ముందుకు కదల్లేదు. చేయి చూపిస్తూ ముందుకు కదలండని పోలీసులు అంటేనే, నేను బయటకు వచ్చి చేతులు ఊపాను.థియేటర్ లోపలికి వచ్చిన తర్వాత ఏ పోలీసూ లోపలికి వచ్చి జరిగిన ఘటన గురించి చెప్పలేదు. ఆ తర్వాత కొద్దిసేపటికి థియేటర్ యాజమాన్యం వచ్చి, జనం ఎక్కువగా ఉన్నారని చెబితే బయటకు వచ్చేశాను' అని అల్లు అర్జున్ తెలిపారు. 'తొక్కిసలాటలో మహిళ చనిపోయిన విషయం మరుసటిరోజు దాకా తెలియదు.మహిళ చనిపోయిన విషయం తెలిసి కూడా థియేటర్ నుంచి వెళ్లిపోతానని ఎలా అనుకున్నారు? నాకూ పిల్లలు ఉన్నారు కదా. విషయం తెలిసిన తర్వాత బన్నీ వాసుకు ఫోన్ చేసి, ఆసుపత్రికి వెళ్లమని చెప్పాను. నేను కూడా బయలుదేరదామని సిద్ధమయ్యా. కానీ, నాపై కేసు నమోదు చేశారని వాసు చెప్పాడు. నా లీగల్ టీమ్ కూడా వద్దని వారించింది.అందుకే నేను ఆసుపత్రికి వెళ్లలేదు. గతంలో చిరంజీవి, పవన్‌కల్యాణ్ అభిమానులు చనిపోతే పరామర్శించడానికి వైజాగ్ వెళ్లి పరామర్శించాను. అలాంటిది నా సొంత అభిమానులు చనిపోతే, వెళ్లి కలవనా? జరిగిన ఘటన విషయం తెలిసి షాక్‌లో ఉన్నా. అందుకే ఆలస్యంగా వీడియో పెట్టా. డబ్బులు అనేది ఇక్కడ విషయమే కాదు.చాలా ఈవెంట్లు పెట్టాలని అనుకున్నాం. ఈ ఘటన తర్వాత అన్నింటినీ రద్దు చేశాం. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి స్పెషల్ అనుమతి తీసుకొని, మా నాన్నను వెళ్లమని చెప్పాను. అదీ కుదరదని అన్నారు. కుదిరితే సుకుమార్‌ను వెళ్లమన్న. అదీ కాదన్నారు' అని చెప్పారు.

### అనుమతిస్తే ఇప్పటికిప్పుడు వెళ్తా..

'నేను ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని అందరూ ఆరోపిస్తున్నారు. నా క్యారెక్టర్‌ను తక్కువ చేసి మాట్లాడుతున్నారు. చాలా బాధగా ఉంది. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు నేను ప్రయత్నించినప్పటికీ అనుమతి ఇవ్వలేదు. బాలున్ని చూసే ప్రయత్నం చేయలేదనే మాటలు అవాస్తవం.ఇప్పటికిప్పుడు అనుమతి ఇచ్చినా బాలున్ని చూసేందుకు నేను ఆసుపత్రికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాను. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి పెద్ద అమౌంట్ ఫిక్స్‌డ్ చేయాలని అనుకున్నాం. అవసరమైతే బాలుడికి ఫిజియో థెరపీ చేయించాలనుకున్నాం.తెలుగువారు గర్వపడేలా సినిమా చేశానని అనుకుంటుంటే, మనల్ని మనం కిందకు లాక్కుంటున్నాం. నేను ఎవరినీ నిందించడానికి ఈ ప్రెస్‌మీట్ పెట్టలేదు. మా సినిమాకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందించింది. అందుకు ధన్యవాదాలు.కానీ, నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారు' అని తెలిపారు. 22 ఏళ్లుగా కష్టపడి సాధించిన నమ్మకం, గౌరవాన్ని ఒక్క రాత్రిలో పోగొట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. తనకు ఎవరిపైనా వ్యక్తిగతంగా కోపాలు లేవన్నారు. తనకు మానవత్వం లేదనడం సరికాదన్నారు.

### మూడు తరాలుగా మేమేంటో తెలుసు: అల్లు అరవింద్

థియేటర్ వద్ద జరిగిన ఘటన తర్వాత అల్లు అర్జున్ ఇంట్లో.. పార్కులో ఓ మూలన కూర్చొని రోజుల తరబడి అదే ఆలోచనలో ఉన్నాడని అల్లు అరవింద్ అన్నారు. ఒక అభిమాని కుటుంబం ఇలా అయిపోయిందని బాధపడుతున్నాడని చెప్పారు. మూడు తరాలుగా మా కుటుంబం గురించి తెలుసు.ఎప్పుడైనా ఇలా వ్యవహరించామా? మీ కళ్లనుంచి తప్పించుకుని ఇన్నేళ్లు ఉండగలమా? మాపై అసత్య ప్రచారాలు చేస్తుంటే, బాధగా ఉందని అన్నారు. ప్రజలు ఆదరిస్తే పైకి వచ్చిన కుటుంబం తమదని, ఆ అభిమానాన్ని ఇలాగే కొనసాగించాలని కోరుతున్నామని చెప్పారు.

# తెలంగాణలో బెనిఫిట్ షోలు బంద్

**సినిమాలతో యువత చెడుమార్గం**

**సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి**

**కిమ్స్‌లో శ్రీతేజ్‌కు పరామర్శ**

**ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల సాయం అందజేత**

**నిలకడగా శ్రీతేజ్ ఆరోగ్యం: కిమ్స్**



సినిమాలతో యువత చెడిపోతుం దని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ నెల 4న సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను శనివారం పరామర్శించారు. శ్రీతేజ్ చెయ్యి పట్టుకొని పిలిచి భావోద్వేగానికి లోనయ్యారు. అసెంబ్లీలో ప్రకటించిన విధంగా శ్రీతేజ్ వైద్యసహాయం కోసం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షల చెక్కును బాలుడి తండ్రికి అందించారు.శ్రీతేజ్ అవయవాల పనితీరు గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అవసరం అనుకుంటే అమెరికా నుంచైనా మంచి మందులు తెప్పించండి, డాక్టర్లను పిలిపించండి అని వైద్యులకు కోరారు. శ్రీతేజ్ చికిత్సకయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తోందని, రూపాయి కూడా భాస్కర్‌ను అడగొద్దని వైద్యులకు సూచించారు.

### సందేశాత్మక చిత్రాలకే ప్రోత్సాహకం

రాష్ట్రంలో బెన్‌ఫిట్ షోలను బ్యాన్ చేస్తున్నట్టు కోమటిరెడ్డి ప్రకటించారు. తెలంగాణ చరిత్రకి సంబంధించినవి, సందేశాత్మక సినిమాలకు మాత్రమే ప్రోత్సాహకాల గురించి ఆలోచిస్తామని స్పష్టంచేశారు. టికెట్ల రేట్ల పెంపుపై కూడా పునరాలోచిస్తామని తెలిపారు. పుష్ప తాను కూడా చూశానని, ఇకపై చారిత్రక, తెలంగాణ సినిమాలను తప్పా తెలుగు సినిమాలు చూడనని పేర్కొన్నారు. మూడు గంటల సినిమా సమయంలో చాలా పనులు చేసుకోవచ్చని చెప్పారు. సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై తాము కూడా క్షమాపణ చెప్తున్నామని అన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ

## పూర్వ విద్యార్థుల కలయిక

### 21 ఎంఎహెచ్-800 ఫోటో ఎంవీఎస్ఆర్ పూర్వ విద్యార్థులు కలుసుకున్న వేళా..





బడంగ్‌పేట్/నగరనిజం: బడంగ్‌పేట్ కార్పోరేషన్ పరిధిలోని నాదరుల్ని మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాల( ఎంవీఎస్ఆర్) క్యాంపస్లో శనివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటికి అనుబంధంగా 1981లో స్థాపించిన ఎంవీఎస్ఆర్ కాలేజీలో నేటి వరకు విద్యను పూర్తి చేసుకున్న సుమారు 350 కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నాడు విద్యను బోధించిన అధ్యాపకుల చేత సమావేశం నిర్వహించుకుని గత స్మృతులు నెమరవేసుకున్నారు. ఇంజనీరింగ్ కాలేజీ రోజుల్లో తమకు ఎదురైన జ్ఞాపకాలను, అనుభూతులను మంచి చెడులను సహకారం అందించిన ఆధ్యాపకుల చేయూతలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. వారు ఎవరెవరు ఎక్కడ సెటిల్ అయింది. ఏ వృత్తిలో ఉన్నారో.. పాలుపంచుకున్నారు. ఈ నేటి జనరేషన్ కు ఏలాంటి విద్య అయితే అందిస్తే నేటి యువత భవిష్యత్తులో బాగుపడతారో సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.గుంటూరు విజయలకు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు అంతా కలిసి తమతో పాటు చదువుకుని ఇంకా స్థిరపడని వారిని పైకి తీసుకురావడం కోసం అందరూ కలిసి ముందుకు రావడం చాలా సంతోషమన్నారు. అలాగే చదువులు నేర్పిన కాలేజీని రెండెళ్లల్లో నెంబర్ వన్గా తీర్చిదిద్దేలా చేస్తామని శపథం చేయడం ఆనందించదగ్గ విషయమన్నారు. అందుకోసం పూర్వ విద్యార్థులందరం కలిసి ఒక యూట్యాబ్ను ఎంపీఎస్ఆర్ కాలేజీ పేరుతో స్థాపించి ఒక వెబ్సైటును కూడా అందుబాటులోకి తీసుకువస్తామని ఆలోచన చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. సాంకేతిక విప్లవం అందుబాటులో నేటి తరుణంలో విద్యార్థులను ఏలా తీర్చిదిద్దేందుకు పూర్వ విద్యార్థులు నదూం బిగించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇక నుంచి పూర్వ విద్యార్థులు ఎప్పుడైనా రావచ్చు కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని కళాశాల యాజమాన్యం. పూర్వ ఆధ్యాపకులు కోరారు. చైర్మన్ వివీఆర్ కాశ్యప్, కోశాధికారి సుధాకర్ జూపూడి, సెక్రెటరి కేవి శ్రీనివాసరావు. కాలేజీ అధ్యక్షులు ఎస్.సిహెచ్. విజయభాస్కర్, పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు ఆద్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలను పక్కనపెట్టి ఫామ్హౌస్‌లకు రోడ్లు వేస్తారా....?-కొత్వాల్ గూడ నేతల ఆగ్రహం

- హిమాయత్ సాగర్ పరిసరాల్లో నిర్మించిన ఫామ్హౌస్ ప్రాంతానికి సీసీ రోడ్డు నిర్మాణం పట్ల నేతల అభ్యంతరం
- ముందు కొత్వాల్ గూడ గ్రామానికి రోడ్డు నిర్మించాలని బీజేపీ, కాంగ్రెస్ నేతల డిమాండ్








రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):ప్రజలకు రోడ్డు సదుపాయం కల్పించకుండా బడా నేతల కోసం ఫామ్ హౌసులకు రోడ్లు నిర్మిస్తారా అంటూ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ నుండి కొత్వాల్ గూడ గ్రామానికి నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డును పట్టించుకోకుండా బడా నేతల కోసం సీసీ రోడ్లు నిర్మించడమేమిటని వారు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని కొత్వాల్ గూడ గ్రామానికి ప్రస్తుతమున్న రోడ్డు పూర్తిగా గతుకులమయమయింది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ నుండి గ్రామం వరకు అడుగడుగునా రోడ్డు గుంతల మయం కావడంతో ఈ రోడ్డులో రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల మయమైన రోడ్డులో రాకపోకలు సాగించడం వల్ల వాహనాలు పాడైపోతున్నాయని, ఆరోగ్య సంబంధమైన సమస్యలు తలెత్తుతున్నాయని కొత్వాల్ గూడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు (చెన్నమ్మ హెూటల్) నుండి కొత్వాల్ గూడ శివారు హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతానికి దాదాపు మూడు కోట్ల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి. అయితే శంషాబాద్ నుండి తమ గ్రామానికి వచ్చే రోడ్డు గుంతలమయమైనప్పటికీ పట్టించుకోకుండా హిమాయత్ సాగర్ పరిసర ప్రాంతాల్లో ఫామ్ హౌస్ లు,విల్లాలు నిర్మించుకున్న బడా నేతల కోసం సీసీ రోడ్లను నిర్మించడమేమిటని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నేతలు కే.రాజిరెడ్డి, వెంకటేష్, మహేష్, గుర్రంపల్లి రాజు, కాంగ్రెస్ నేతలు గుర్రంపల్లి ప్రవీణ్ కుమార్, ఆర్ యాదగిరి, ఆంజనేయులు,ఆర్.శివ, ఆర్.నాగరాజు, అల్వాల్ అంజయ్య, గంధం రవి, సిద్ధులు ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రోడ్డు అధ్వానంగా తయారైనా పట్టించుకోని అధికారులు.... బడా నేతల కోసం ఆదరా బాదరాగా సీసీ రోడ్డు నిర్మించడం విడ్డూరంగా ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదట ప్రజల ఇబ్బందులు పరిష్కరించాక బడా బాబులకు రోడ్డు నిర్మిస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడ్డారు. కొత్వాల్ గూడ గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే శంషాబాద్ ఎయిర్పోర్ట్ కాలనీ నుండి కొత్వాల్ గూడ గ్రామం వరకు పాడైపోయిన రోడ్డును నిర్మించాక బడా నేతల కోసం రోడ్డు నిర్మిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు స్పష్టం చేశారు.

# చెన్నై -పూణే ఎయిర్ ఇండియా విమానంలో ఇందన సమస్య

- శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్
- విమానంలో 180 మంది ప్రయాణికులు
- శంషాబాద్ లో ఇంధనం నింపుకొని పూణేకి బయలుదేరిన విమానం



రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):చెన్నై నుండి పూణే వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం లో ఇంధన సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. విమానం సేఫ్ గా ల్యాండింగ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.కలకలం రేపినఈ ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్ విమానాశ్రయం అధికారుల కథనం ప్రకారం.... శనివారం ఉదయం చెన్నై నుండి 180 ప్రయాణికులతో మహారాష్ట్ర లోని పూణే బయలు దేరిన ఎయిర్ ఇండియా విమానం లో ఉన్నట్టుండి ఇంధన (డీజిల్) సమస్య తలెత్తింది. దీంతో పైలెట్ శంషాబాద్ ఏటీసీ అధికారులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. అయితే చెన్నై నుండి పూణే బయలుదేరిన విమానాన్ని ఉన్నట్టుండి శంషాబాద్ విమానాశ్రయానికి మళ్లించి ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో ఏం జరుగుతుందో తెలియక ప్రయాణికులు కంగారు పడ్డారు. ఆ తర్వాత విమానం సేఫ్ గా ల్యాండింగ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయంలో ఇంధనం నింపుకున్నాక విమానం తిరిగి పూణే కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు హమ్మయ్యా అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

# మల్కారంలో కుక్కింగ్ మాస్టర్ అదృశ్యం

- కాచారం లోని బంధువు వద్దకు వెళ్లి అదృశ్యమైన ధన్ రాజ్
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు





రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):బంధువు ఇంటికి వెళ్లిన ఓ కుకింగ్ మాస్టర్ కనిపించకుండా అదృశ్యమయ్యాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం గ్రామంలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.... గోష్టి ధనరాజ్ (40) అనే వ్యక్తి గత కొంతకాలంగా మల్కారం గ్రామంలో కుకింగ్ మాస్టర్ గా పనిచేస్తున్నాడు. అయితే డిసెంబర్ 18వ తేదీన సాయంత్రం ఆరున్నరకు మల్కారం నుండి కాచారం లో నివసించే తమ మామ నారాయణ వద్దకు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి బయలుదేరాడు. ఈ నేపథ్యంలో కాచారంలో నారాయణను కలుసుకొని మాట్లాడిన అనంతరం తిరిగి మల్కారం గ్రామానికి బయలుదేరిన కుకింగ్ మాస్టర్ ధనరాజ్.... ఇప్పటివరకు ఇంటికి చేరుకోలేదు. దీంతో ధనరాజ్ భార్య గోష్టి సరిత శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు. అదృశ్యమైన వ్యక్తి ధనరాజ్ 5.6 ఎత్తు చామన చాయ రంగు కలిగి ఉంటాడని, మిస్సింగ్ సమయంలో బ్లూ జీన్స్, బ్లాక్ టీ షర్ట్ ధరించి ఉన్నాడని సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. ధనరాజ్ హిందీ, తెలుగు భాషలు మాట్లాడుతాడని, ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ రూరల్ పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ రాధిక సదానందం ఆధ్వర్యంలో బూత్ కమిటీ







కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21, (నగర నిజం):చింతల్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధిక సదానందం ఆద్వర్యం లో శనివారం భారతీయ జనతా పార్టీ చింతల్ డివిజన్ బూత్ అధ్యక్షులను జనరల్ సెక్రటరీలను మైపాల్ రెడ్డి ఎలెక్షన్ అధికారి పర్యవేక్షణలో నియమించారు అనంతరం కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధిక సదానందం మాట్లాడుతూ బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని చింతల్ లోని ఆయన కార్యాలయంలో శాలువాతో సన్మానించరు బూత్ నెంబర్ 408 ప్రశాంత్ .424 కేబుల్ నాగరాజ్ .425 చిప్ప సాయి కుమార్.427 బద్రీ వంశిక్రిష్ణ 428 కటా సతీష్ 430 దేగల సత్యం.423 సాయి ప్రకాశ్ రెడ్డి రమ్య రాజ్కుమార్ 434 వైవి దుర్గారావు.435 రాధాకృష్ణ రెడ్డి శ్రీరామ్ మూర్తి. 436 రామకృష్ణ చలపతి రావు. ఈ కార్యక్రమంలో రామ్ సాయి యాదవ్ .విజయ్ శేఖర్. జ్యోతి .తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు తాగు నీటి వసతి ఏర్పాటుకై రూ, 75 వేల విరాళం



నారాయణపేట, డిసెంబర్ 21( నగర నిజం):నారాయణపేట జిల్లా లోని ధన్వాడ మండల కేంద్రంలో నీ జిల్లా పరిషత్ బాలురన్నత పాఠశాలలో తాగునీటి వసతి ఏర్పాటుకై శనివారం భద్రాద్రి రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి రామ పేరున తాగునీటి సౌకర్యంకై రూ, 75 వేల రూపాయలను విరాళమును పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన జయశ్రీ భర్త వెంకట్ రాములు, కుమారుడు రామకృష్ణ ల ఆధ్వరంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడ హెచ్ఎంకి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మధ్యాహ్నం భోజనం బియ్యంలో పురుగులు

- ఇబ్బందులకు గురవుతున్న వంట కార్మికులు
- కొత్తగా బియ్యాన్ని సరఫరా చేయాలి
- సిపిఐ నారాయణపేట జిల్లా నాయకులు పి వెంకటేష్




నారాయణపేట, డిసెంబర్ 21,( నగర నిజం):నారాయణపేట జిల్లా లోని ధన్వాడ మండల కేంద్రంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం సిపిఐ ఆధ్వర్యంలో పాఠశాలలను సందర్శించారు.మధ్యాహ్న భోజనం పథకం కింద పంపిణీ చేసిన బియ్యం లో వంట కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆయన వివరించారు.అధికారులు వెంటనే స్పందించి ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు కొత్తగా స్టాకు బియ్యాన్ని సరఫరా చేయాలని విద్యాధికారులకు జిల్లా కలెక్టర్ ను ఆయన కోరారు.

# వర్గీకరణ కోసం ఢిల్లీలో మకాం వేసిన కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

- తెలంగాణలో వర్గీకరణ చేపట్టడమే లక్ష్యంగా మరోసారి హస్తినకు వెళ్లిన నరేందర్
- జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు విజయ్ కుమార్ తో పాటు పలువురు జాతీయ నాయకులతో భేటీ
- వర్గీకరణ కోసం నరేందర్ ప్రియాంక గాంధీని కలిసే అవకాశం



రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత జెల్లపల్లి నరేందర్ మరోసారి హస్తిన బాట పట్టారు. వర్గీకరణ కోసం ఇప్పటికే ఓసారి ఢిల్లీ పర్యటన చేపట్టి రాహుల్ గాంధీతో పాటు పలువురు జాతీయ స్థాయి నాయకులను కలుసుకున్న జెల్లపల్లి నరేందర్.... తాజాగా మరోసారి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఏబీసీడీ వర్గీకరణకు ఇటీవల సుప్రీంకోర్టు ధర్మాసనం పచ్చ జెండా ఊపిన నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ సెల్ మాజీ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వర్గీకరణ అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని లక్ష్యంగా పెట్టుకొని ఆయన పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన నరేందర్... జాతీయ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ నేత విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీని కలుసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వర్గీకరణ అంశాన్ని నరేందర్ రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా నరేందర్ మరోసారి ఢిల్లీ బాట పట్టారు. ఈ మేరకు దేశ రాజధానిలో మకాం వేసిన నరేందర్.... తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు కోసం జోరుగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందుకోసం ఆయన పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు విజయ్ కుమార్,చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి పలువురు జాతీయ స్థాయి నేతలను కలుసుకున్నారు. ఈ మేరకు వర్గీకరణకు మద్దతు కూడగట్టడానికి ఆయన తన వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

**• ప్రియాంక గాంధీని కలవనున్న నరేందర్...!**

ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్.... కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయస్థాయి నేతల ద్వారా ఆయన ప్రియాంక గాంధీని కలవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రియాంక గాంధీ ఇటీవల భారీ మెజార్టీతో వాయనాడు నుండి ఎంపీగా ఎన్నికైన నేపథ్యంలో ఆమెకు అభినందనలు తెలియజేయనున్నట్లు తెలుస్తోంది.అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని నరేందర్ ప్రియాంక గాంధీ దృష్టికి తీసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలి

- బీజేపీ నేత నాగురావు నామాజి



నారాయణపేట,డిసెంబర్21, (నగర నిజం ):గత పది రోజులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్లో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని నేడు బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి, బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రఘురామయ్యా గౌడ్,రఘువీర్ యాదవ్,వెంకట్రాములు, కెంచి శ్రీనివాసులు, టీడీపీ నేత ఓంప్రకాష్ లు వారికి సంఘీభావాన్ని తెలిపారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలకి పూర్తి స్వేచ్ఛనిచ్చాయని కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని అంతవరకు వారికి పేస్కేల్ అమలు చేయాలని అలాగే ఈ కస్తూర్బా పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు మరియు అనాథ పిల్లలు చదువుకుంటారని ఉద్యోగుల ఉద్యమంతో విద్యార్థినిలు గత కొన్ని రోజులుగా చదువుకు దూరం అయ్యారని కావున ఆ పిల్లలకు చదువు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కావున సమ్మె లో ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విషయంలో తొందరగా ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.బీజేపీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్నారని వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కావున ప్రభుత్వం వారి యొక్క డిమాండ్లను సమీక్షించి వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు అలాగే ఇన్ని రోజులుగా వాళ్ళు సమ్మె చేస్తున్న పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.పదవ రోజు సమ్మెలో ఉన్న ఉద్యోగులకు అయ్యవారి పల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మధ్యాహ్న భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కుందుగారి రామ్‌రెడ్డి

- కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )పటాన్చెరు నియోజకవర్గం లోని గుమ్మడిదల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందుగారి రామ్ రెడ్డి నేడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఆంజనేయులు యాదవ్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి చిరుమని శ్రీనివాస్ కవ్వం మల్లారెడ్డి నల్ల రాజు గౌడ్ నల్ల రవి గౌడ్ యాదగిరి పెంటయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం, యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం

- ఆర్ఎస్ఐ శివశంకర్



నారాయణపేట, డిసెంబర్ 21, ( నగర నిజం ):శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే విధులు సక్రమంగా నిర్వహించగలం. మనస్సు ప్రశాంతత గురించి ధ్యానం యోగా చేస్తూ ఉండాలి.... ధ్యానం, యోగ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి.ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్ముడు రిజర్వ్ పోలీసులకు ధ్యానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ఐ శివశంకర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధన తో తమ ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అన్నారు. ధ్యానం చేయడం వల్ల శారీరకంగా మానసికంగా ప్రశాంత లభిస్తుందని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే విధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు. కావున ధ్యానాన్ని యోగాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె అంజనేయులు గారు మాట్లాడుతూ... మనమందరం కలిసికట్టుగా జీవితాలను మార్చుదాం అని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యానం, యోగ చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి, ఎప్పుడు చేయాలి, నియ నిబంధనలు తదితర అంశాల గురించి అధికారులకు సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు, పతాంజలి యోగ సమితి సభ్యులు, తది తరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



- మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి

మహేశ్వరం డిసెంబర్ 21 (నగరనిజం) :నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు, 220 కెవి ఫ్యాబ్సిటీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వెస్ట్ కోస్ట్ ప్రీమియర్, ప్లాస్టిక్ పార్క్, ఇమామ్ గూడా రాచులూరు గేట్, పెద్దమ్మ టెంపుల్ మహేశ్వరం టౌన్, సిరిగిరి పురం, తుమ్మలూరు, ఎన్ డి తండా, డీజీ తండా, అశ్విని కంపెనీ, ఆర్ఎస్‌పి మినిరల్స్ ,తదితర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు, కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీశ్రీశ్రీ రామాలయం నిర్మించిన దాత వెంకట్ రెడ్డికి ఘన సన్మానం




నారాయణపేట,డిసెంబర్ 21, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోనిధన్వాడ మండల పరిధిలోని మందిపల్లి గ్రామానికి చెందిన టి. వెంకట్ రెడ్డి అనే రైతు వ్యవసాయం చేస్తూ, కాంట్రాక్టర్ గా పని చేస్తూ బోర్ల మరమ్మత్తుల పనుల్లో కూడా పాల్గొనేవారు. కాలక్రమేనా ఆర్థికంగా ఎదిగి తన సొంత గ్రామమైనటువంటి మంది పల్లిలో రూ,80 లక్షల రూపాయలు, తన మిత్ర బృందము రూ,30 లక్షల రూపాయల వ్యయంతో రామాలయాన్ని నిర్మించడం జరిగింది. రామాలయం పక్కనే కళ్యాణ మండపం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ నిర్వహణ ధూపదీప నైవేద్యం కోసం నెలకు 20వేల రూపాయలు సొంత నిధులతో వేచిస్తున్నారు.” రాములవారికి ఆంజనేయుడు భక్తుడు ఎలాగో మంది పల్లి గ్రామంలో ఆలయ నిర్మాణం నిర్మించినటువంటి వెంకట్ రెడ్డి కూడా అలాగే “అని గ్రామస్తులు ఆయనను అభినందించారు..

# జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంశీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- ఐలాపురం కనకయ్య యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు




అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్ 21,(నగర నిజం): భూంపల్లి గ్రామంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సత్కరించి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, ఐలాపురం కనకయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అబ్బుల ఉమా రాణి బాల గౌడ్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అబ్బుల మమ్ము గుడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుట్ల శ్రీనివాస్ రెడ్డి, బాల్తే వెంకటేశం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, కడవెరుగు రవీందర్, పాపని దామోదర్ గౌడ్, వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, భూం పల్లి బీంరావు, ఎదురు బాలరాజు, పుల్లని ఎల్లయ్య, కడవెరుగు నాగరాజు, పోతారం ముత్యాలు, ఎమ్మ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న నగరం గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్,21,(నగర నిజం): నగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మౌనిక,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉత్తమ్ నరేష్, ఎలుక పల్లి పున్నవ్వ, జీడిపల్లి మణెమ్మ, తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల స్వరూప శ్రీనివాస్ రెడ్డి, జీడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు





నారాయణపేట, డిసెంబర్ 21, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శనివారం శ్రీ మణికంఠ జూనియర్ కళాశాలలో ఘనంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు. రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీ మణికంఠ కళాశాలలో విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. రామానుజన్ గురించి ఉపాధ్యాయుల విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మ్యాథమెటిక్స్ టీచర్స్ కి విద్యార్థులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టిఎల్వి రావు, ప్రిన్సిపల్ ముస్తక్ అన్సారి, ఉపాధ్యాయులు రఘు అనిత స్వప్న మంజుల శ్రీకాంత్ రెడ్డి ప్రకాష్ రెడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలను మరికల్ గ్రామంలోని రిషి హైస్కూల్లో విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ జయంతి గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి ప్రిన్సిపల్ సజి ఉపాధ్యాయులు బాలరాజు, నాగరాజు,కురుమూర్తి, లావణ్య,శ్రీలక్ష్మి,కవిత తుదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 24 నుండి 26 వరకు శ్రీ బాల మణికంఠ -అయ్యప్ప దేవాలయం బ్రహ్మోత్సవాలు - ఆలయ ధర్మకర్తమద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి

- మామిడిపల్లి అయ్యప్ప దేవాలయం వద్ద బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు
- డిసెంబర్ 26న అయ్యప్ప స్వామి మహా పడిపూజ
- బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి పిలుపు




రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సమీపం లోని మామిడిపల్లి వద్ద డిసెంబర్ 24వ తేదీ నుండి 26 వరకు శ్రీ బాల మణికంఠ అయ్యప్ప స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్తలు మద్ది జగన్మోహన్ రెడ్డి గురుస్వామి, మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ప్రకటించారు. మూడు రోజులపాటు జరగనున్న బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని వారు శనివారం నాడు ఒక ప్రకటనలో భక్తులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 24వ తేదీ ఉదయం 6 గంటలకు గణపతి హెూమం, కళశ పూజ, సాయంత్రం 6 గంటలకు ద్వజావిష్కరణ కార్యక్రమం జరుగుతుందని మద్ది జగన్మోహన్ రెడ్డి, మద్ది జగదీశ్వర్ రెడ్డి వెల్లడించారు.అదేవిధంగా డిసెంబర్ 25 ఉదయం 6 గంటలకు గణపతి హెూమం, 10 గంటలకు లక్ష పుష్పార్చన, సాయంత్రం మూడు గంటలకు అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జగన్మోహన్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.

**• డిసెంబర్ 26న అయ్యప్ప స్వామి మహా పడిపూజ**

బ్రహ్మోత్సవాల ముగింపు వేడుకలో భాగంగా డిసెంబర్ 26న ఉదయం 9 గంటలకు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు మద్ది జగన్మోహన్ రెడ్డి గురు స్వామి,మద్ది జగదీశ్వర్ రెడ్డి గురుస్వామి ప్రకటించారు. శ్రీ ఉన్నికృష్ణ గురుస్వామి, శ్రీ ప్రసాద్ గురు స్వామి సారధ్యంలో ఈ మహా పడిపూజ కార్యక్రమం జరుగుతుందని ఈ నేపథ్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులతో పాటు ఆత్మీయులు అందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

# మా పిల్లలకు చదువులు చెప్పించండి

**విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన**



నారాయణపేట,డిసెంబర్ 21, (నగరనిజం):నారాయణపేట జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన మద్దతుగా విద్యార్థి సంఘాలు. గత పది రోజుల నుంచి తమ సమస్యను పరిష్కరించి తమను రెగ్యులరేషన్ చేయాలని చెప్పి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో. కస్తూర్బా గాంధీ బాలికల,కళాశాల పాఠశాలలో గత పది రోజులుగా విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో విద్యార్థులు నష్టపోతున్న పరిస్థితి ఉన్నది.ఈ పది రోజులలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించిన పరిస్థితి లేదనేది స్పష్టంగా అర్థం అయితున్నది. ఈరోజు 3వ శనివారం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అంతా హాస్టల్ దగ్గర రావడం జరిగింది. ఉదయం 10:30 నుంచి పేరెంట్స్ అంతా అక్కడనే వెయిట్ చేసినా వాళ్ల పిల్లలతో మాట్లాడడానికి విద్యార్థులను బయటికి వదలకపోవడంతో తల్లిదండ్రులంతా కోపంతో మా పిల్లల్ని మమ్మల్ని కలవనివ్వరా మాట్లాడనివ్వరా అని , హాస్టల్ ముందు యాదిగిరి మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోకు పిడిఎస్ యు,ఎస్ ఎఫ్ ఐ , విద్యార్థి సంఘాలు మద్దతు తెలపడం జరిగింది. దాదాపు గంటసేపు రాస్తారోకో నిర్వహించిన విద్యాశాఖకు సంబంధించిన అధికారులు ఎవరూ రాకపోవడంతో. అలాగే కూర్చుంటామని మొండికేసి కూర్చున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘులు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు. విద్యార్థుల్ని కలవాలంటే పర్మిషన్లు కావాలి అనుమతి తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులతో దురుసుగా ప్రవర్తించడం జరిగింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు కోపంతో వారు మమ్మల్ని రమ్మనలేదు స్వచ్ఛందంగా మేమే వచ్చి కూర్చున్న మా పిల్లల్ని కలవడానికి మాకు పర్మిషన్లు కావాలని పోలీసులని నిలదీయడం జరిగింది. దీనితో పోలీసులు చేసేది ఏమీ లేక విద్యాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో రాస్తారోకు విరమించడం జరిగింది. ఇప్పటికే టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ కూడా వచ్చి ఉన్నది. విద్యార్థులకు క్లాసులు జరగకపోవడంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. తక్షణమే సర్వశిక్షన్ అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి , విద్యార్థులకు క్లాసులు బోధించే రకంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్ ,జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,నాయకులు సురేష్ ,నాయకులు పవన్ , భాను , గోవింద్, బాలకృష్ణ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇంటింటి సర్వే కార్యక్రమం

- ఎర్రవల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మన్నెం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 21,(నగర నిజం): ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మన్నెం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వారికి ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఇంటింటి సర్వేకు వస్తున్న అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామ సెక్రెటరీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మన్నెం కార్తీక్ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దేవరకద్రను మున్సిపాలిటీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి

- దేవరకద్ర కు డిగ్రీ కాలేజ్,100 పడకల ఆసుపత్రి తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- సీఎం రేవంత్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెల్పిన లక్ష్మీకాంత్ రెడ్డి



డిసెంబర్ 21,(నగరనిజంప్రతినిధి) :మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించింది.ఈ సందర్భంగా దేవరకద్ర జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర పట్టణంను మున్సిపాలిటీగా చేయడం పట్టణ ప్రజల చిరకాల కోరిక.సీఎం రేవంత్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చొరవతో దేవరకద్ర మున్సిపాలిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపు దేవరకద్ర కు డిగ్రీ కాలేజ్,100పడకల ఆసుపత్రి తీసుకువచ్చిన ఘనత దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో భాగంగా 2 లక్షల రైతు రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్ లాంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు.

# మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశం




(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) డిసెంబర్ 21. మెదక్ బీజేపీ జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులుగడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికిమ్ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ గారు విచ్చేసి మార్గదర్శం చేసారు వారు మాట్లాడుతూ రాబోయే ప్రతీ ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేసే దిశగా బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నాము ఈ కమిటీలు బలోపేతంగా వేయడం జరుగుతుంది ఇట్టి కార్యకర్తల కృషి వల్లనే బిజెపి విజయ డంకా మోగించబోతుందని చెప్పారు ఇట్టి సమావేశం లో సభ్యత్వ ఇంచార్జ్ వి మురళీధర్ గౌడ్ , ఎన్నికల అధికారి మీసాల చెంద్రయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు యం.ఎల్.ఎన్. రెడ్డి, చిమ్మనమైన శ్రీనివాస్, రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, బుచ్చేష్ యాదవ్, వివిధ మోర్చాల అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, బెండవీణ, సతీష్, అసెంబ్లీ కరీంనగర్ రమణారావు,మహిళా మోర్చా కవితా రెడ్డి, సీనియర్ నాయకులు రాగి రాములు, వాల్దాస్ మల్లేష్ గౌడ్,వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణితంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ప్రిన్సిపాల్ -ఎన్ సుధాకర్-



చౌటుప్పల్ డిసెంబర్ 21(నగర నిజం) : గణితంలో రాణించిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మహాత్మ జ్యోతిబాపూలే ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ తెలిపారు. ఆదివారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఒకరోజు ముందుగా శనివారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వారితో కలిసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని గణితంపై ఆసక్తిని, మెలకువలను తెలుసుకొని ముందుకు సాగాలన్నారు. గణితం పట్ల విద్యార్థులు తమలో ఉన్న భయాన్ని పోగొట్టుకొని ఆసక్తిని పెంచుకుంటే ఎన్నో అద్భుతాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. భారతదేశానికి చెందిన శ్రీనివాస్ రామానుజన్ చిన్న వయసులోనే గొప్ప గొప్ప సిద్ధాంతాలను కనుగొని దేశ విదేశాలలో భారతదేశ ఖ్యాతిని నిలిపిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.గణిత ఎగ్జిబిషన్లో విద్యార్థులు తయారుచేసిన పలు ప్రయోగాలను చూసి విద్యార్థులను ఆయన అభినందించారు.పాఠశాల విద్యార్థులు తాము తయారుచేసిన పలు ప్రయోగాలను పాఠశాలలో ఏర్పాటుచేసిన గణిత ప్రదర్శనలో గణిత సంకేతాలను, గణిత చిహ్నాలను,ప్రయోగాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు.గణిత ఉపాధ్యాయులు సుమలత, లావణ్య,శోభారాణి,పి అనూష,మహేందర్ రెడ్డి, రాజేష్, మునిరాతి శేఖర్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, గణిత ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం సుధాకర్, ఏటిపి అనురాగిణి,గణిత ఉపాధ్యాయుల చేతులమీదుగా బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన సైనికుడు కుటుంబానికి 5 లక్షల భీమా చెక్కు అందచేత




చౌటుప్పల్ డిసెంబర్ 21 (నగర నిజం) : ప్రతి జన సైనికుడికి వీర మహిళలకు భరోసా కల్పించడమే ధ్యేయంగా జనసేన పార్టీ నాయకులు పర్నె శివారెడ్డి మునుగోడు నియోజకవర్గం లో 300 పైగా జనసేన పార్టీ క్రియా శీలక సభ్యత్వాలు నమోదు చేశారు.జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురం కి చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులు గంగాపురం మౌనిక కి రూ.5 లక్షల రూపాయల బీమా చెక్కు అందించేలా కృషి చేశారు. జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయం లో చెక్కు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ,రాజలింగం, కావ్య, నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి , పర్నే శివారెడ్డి, తోర్పునూరి లింగస్వామి గౌడ్, మెగావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ముగిసిన సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు

- గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ ఎన్ సి రాజమౌళి గుప్తా
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్
- మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,21,(నగర నిజం): ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో శనివారం రోజున సిద్దిపేట జిల్లా స్థాయి సీఎం కప్ నెట్ బాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని నెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రంజిత్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో బాలికల విభాగంలో, బాలురు విభాగంలో సుమారుగా 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం తొగుట మండలం, తృతీయ స్థానం దుబ్బాక, నాలుగవ స్థానం మిడిదొడ్డి. బాలుర విభాగంలో ప్రథమ స్థానం గజ్వేల్ రూరల్, ద్వితీయ స్థానం రాయపోల్ మండలం, తృతీయ స్థానం గజ్వేల్ అర్బన్ ,నాలుగవ స్థానం సిద్దిపేట రూరల్ విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా మరియు ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, స్థానిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్. విజయరేఖ, ఎస్జిఎఫ్ మండల సెక్రెటరీ భవాని, పిడిలు బి. శ్రీకాంత్ గౌడ్, ఎన్.గోవర్ధన్ రెడ్డి, ప్రశాంత్ , కనకయ్య, నరేష్, భాను కుమార్, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రుచుల కార్యక్రమం




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21, (నగర నిజం): తెలంగాణ ఆధ్వర్యంలో భాగంగా శనివారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తెలంగాణ రుచుల కార్యక్రమం.నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ప్రముఖ పారిశ్రామికవేత్త. స్వామి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు విద్యార్థులు వివిధ రకాల తో చేసినటువంటి వంటకాలను పరిశీలించారు ఈ సందర్భంగా రోజువారి జీవితంలో మనం తీసుకోవలసిన అవసరాలు పిల్లలు ప్రదర్శించారు తెలంగాణ రుచులు పేరిట జరిగిన ఈ కార్యక్రమంలో. ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకట్ రాములు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అనురాధ. స్వామి వివేకానంద యువజన సంఘం నాయకుడు జల్ద లక్ష్మీనాద్. సునీత భారతి విజయ స్థానికులు తిమ్మయ్య దత్తు సందీప్ గంగాధర్ పాల్గొన్నారు.

# బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ రాధిక సదానందం ఆధ్వర్యంలో బూత్ కమిటీ నిర్వహించారు





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21, (నగర నిజం):చింతల్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాధిక సదానందం ఆధ్వర్యం లో శనివారం భారతీయ జనతా పార్టీ చింతల్ డివిజన్ బూత్ అధ్యక్షులను జనరల్ సెక్రటరీలను మైపాల్ రెడ్డి ఎలెక్షన్ అధికారి పర్యవేక్షణలో నియమించారు అనంతరం కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధిక సదానందం మాట్లాడుతూ బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వారిని చింతల్ లోని ఆయన కార్యాలయంలో శాలువాతో సన్మానించరు బూత్ నెంబర్ 408 ప్రశాంత్ .424 కేబుల్ నాగరాజ్ .425 చిప్ప సాయి కుమార్.427 బద్రీ వంశిక్రిష్ణ 428 కటా సతీష్ 430 దేగల సత్యం.423 సాయి ప్రకాశ్ రెడ్డి రమ్య రాజ్కుమార్ 434 వైవి దుర్గారావు.435 రాధాకృష్ణ రెడ్డి శ్రీరామ్ మూర్తి. 436 రామకృష్ణ చలపతి రావు. ఈ కార్యక్రమంలో రామ్ సాయి యాదవ్ .విజయ్ శేఖర్. జ్యోతి .తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ డిస్ట్రిక్ట్ కోర్టులో అదనపు కోర్టు భవనాలకు శంకుస్థాపన

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయవాది: అభినందన్ శివాలి



మేడ్చల్ డిసెంబర్ 21 (నగర నిజం)90 లక్షల నిధులతో మేడ్చల్ కోర్టులో ముఖ్య అతిధిగా విచ్చేసిన అదనపు భవన నిర్మాణాలకు తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి భూమి పూజ చేశారు. మేడ్చల్ కోర్టులో ప్రాగణంలో తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి మొక్కలు నాటారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో పర్యటిస్తూ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధులు అయిన తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి ని మేడ్చల్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చీదు హనుమంత్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా హై కోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావలి మాట్లాడుతూ అత్వెల్లిలోని కోర్టును మేడ్చల్ కోర్టుకు తరలిచేందుకు అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. మేడ్చల్ కోర్టులోనే అన్ని శాఖల కోర్టులు ఉండేలా కాంప్లెక్స్ కోర్టు భవనానికి భూమి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టు జడ్జి బాల బాస్కర్ రావు, సెకండ్ అడినల్ జిల్లా కోర్టు జడ్జి జీవన్ కుమార్, అడినల్ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, ఫస్ట్ అడినల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య, సెకండ్ అడినల్ జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్, మూడవ అడినల్ జూనియర్ సివిల్ జడ్జి హేమలత, మేడ్చల్ – మల్కాజ్ గిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చీదు హనుమంత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ లింగారెడ్డి, న్యాయవాదులు ప్రభాకర్ రెడ్డి, రవిందర్ రెడ్డి, భర్మ ఛక్రపాణి, శివకుమార్, విజయ్ గోపాల్ రావు, పవన్ కుమార్, రాఘవేందర్ గౌడ్, జైపాల్ రెడ్డి, కృష్ణ, చెల్లారెడ్డి, అన్వరుద్దిన్, సీనియర్, జూనియర్ న్యాయ వాధులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.ం

# యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో నల్లమల్ల అడవుల్లోని గిరిజనులకు పలు వస్తువుల పంపిణీ



మేడ్చల్ డిసెంబర్ 21 (నగర నిజం) యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆ స్వచ్ఛంద సంస్థ యొక్క వాలంటీర్లు తెలిపారు. శనివారం హైదరాబాద్, మేడ్చల్ కు చెందిన పలువురు యూత్ ఫర్ సేవ వాలంటీర్ల ఆధ్వర్యంలో గిరిజన ఆదివాసి ప్రజలకు, అక్కడ నివాసం ఉంటూ చదువుకునే విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వాటిలో 11 అవసరమైన స్టేషనరీ వస్తువులు అందించామని చెప్పారు. నల్లమల్ల అడవుల్లోని చెంచుపెంట గిరిజన కుటుంబాలకు 50 సోలార్ లైట్లు అందించామని, శీతాకాలం కావడంతో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున వారికి దుప్పట్లను అందజేసినట్లు యూత్ ఫర్ సేవ వాలంటీర్ తెలిపారు.. అలాగే అడవుల్లోని గుడాలలో నివసించే గర్భిణీ స్త్రీలు,బాలింతలకు వారి పిల్లలకు ఆరోగ్యం దృష్ట్యా బలవర్తక ఆహార పదార్థాలను సైతం అందించినట్లు వాలంటీర్లు చెప్పారు.

# విశ్వనాథ సత్య నారాయణది " మ్రోయు తుమ్మెద" నవల ఆవిష్కరణ



హైదరాబాద్ డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్ )హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ " మ్రోయు తుమ్మెద" నవలను తెలుగు విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు ఆవిష్కరించారు. విశ్వనాథ వారి మనుమలు విశ్వనాథ సత్యారాయణ, విశ్వనాథ మనోహర్ ఆధ్వర్యంలో విశ్వనాథ ఫౌండేషన్ నిర్వహణలో జరిగిన సభలో అతిథులుగా తన్నీరు శ్రీనివాసు న్యాయవాది , డా. చింతమనేని శ్రీనివాస్ , వెల్చాల కొండల్ రావు , ప్రముఖ కవి కరీంనగర్ కు చెందిన సబ్బని లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. " "మ్రోయు తుమ్మెద" కరీంనగర్ జిల్లా లోని నుస్తులాపూర్ దగ్గర ఉన్న ఒక నది పేరు, ఆ నది పేరుతో కరీంనగర్ పట్టణానికి చెందిన గొప్ప సంగీత విద్వాంసుడు పి. నారాయణ రావు జీవితం పై వ్రాయబడిన విలక్షణ మైన నవల అది. ఈ కార్యమంలో విశ్వనాథ వారసులు, పి.నారాయణ రావు వారసులు, ఆ నవల వ్రాయడానికి లేఖకులుగ ఉన్న విశ్వనాథ ప్రియ శిష్యుడు కరీంనగర్ కు చెందిన జువ్వాడి గౌతమ రావు గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విశ్వనాథ కరీంనగర్ కేంద్రంగా 1961 సంవత్సరంలో, తను శ్రీ రాజరాజేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్నపుడు కరీంనగర్ పట్టణానికి చెందిన గొప్ప హిందూస్తానీ సంగీతకారుదు పి . నారాయణ రావు జీవితం పై వ్రాసిన గొప్ప నవల ఇది అని వక్తలు కొనియాడారు.

# రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యను సన్మానించిన- కోవూరి సత్యనారాయణ గౌడ్



హైదరాబాద్ డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్) రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్ కృష్ణయ్యను శనివారం ఆయన కార్యాలయంలో కాంటెస్టెంట్ ఎమ్మెల్యే,ఎంపీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య ఉద్యమ బాటను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో విద్యా సంఘాల నేతలు, కుల సంఘాల నేతలు, మహిళా సంఘాల నాయకురాలు, బీసీ సంఘాల నాయకులు అందరూ కలిసికట్టుగా ఏకతాటిపై నడుస్తూ ప్రజా హక్కులను కాపాడుతూ ఉద్యమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అందరికీ పేరుపేరునా విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో ఉదయ్ కుమార్ నేత, నీలం వెంకటేష్, బాలయ్య, రవి, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు

# 'నేర్చుకోవడం ' గురించి నేర్చుకోవడం

## ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంపై మూడు రోజుల సింపోజియం



హైదరాబాద్, డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్ ) ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ (RRSPBL)పై మూడు రోజుల ప్రాంతీయ పరిశోధనా సదస్సు శనివారం నగరంలోని వెంకటాపూర్ లో గల అనురాగ్ యూనివర్సిటీలో ముగిసిందిఅనురాగ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్స్ (ACEI), యునెస్కో అనుబంధ సంస్థ అయినా డెన్మార్క్లోని ఇంజనీరింగ్ సైన్స్ మరియు సస్టైనబిలిటీలో ప్రాబ్లమ్–బేస్డ్ లెర్నింగ్ కోసం ఆల్బోర్గ్ సెంటర్ సహకారంతో, IUCEE – (ఇండో–యూనివర్సల్ కోలాబరేషన్) ఇంజినీరింగ్ సహకారం తో ఈ సింపోజియం నిర్వహించబడింది.ప్రస్తుతానికి, భారతదేశంలో 38 మంది PBL–శిక్షణ పొందిన అభ్యాసకులు/అధ్యాపకులు ఉన్నారు, వీరు RRSPBL సర్టిఫైడ్ ఫ్యాకల్టీగా అర్హత సాధించడానికి ఆరు నెలల ప్రోగ్రామ్ను చేసి ఉన్నారు. సింపోజియం అధికారికంగా ముగియడానికి ముందు ఒక ప్రత్యేక వేడుక నిర్వహించబడింది అందులో 38 మంది శిక్షణ పొందిన అధ్యాపకులు ,PBL అభ్యాసకులకు వారి డిగ్రీలను ప్రదానం చేశారు.అనురాగ్ యూనివర్శిటీలో స్ట్రాటజీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అనురాగ్ పల్లా మాట్లాడుతూ, ఈ సింపోజియం వినూత్న బోధన, సహకార అభ్యాసం మరియు విద్య యొక్క పరివర్తన శక్తిపై మక్కువ ఉన్న మనస్సుల కలయిక అని అన్నారు.అనురాగ్ యూనివర్సిటీ సంప్రదాయ బోధనా పద్ధతుల నుండి PBL నమూనా మార్పును సూచిస్తుందని మేము నమ్ముతున్నాము అని అనురాగ్ చెప్పారు.ఇంకా మాట్లాడుతూ, PBL విద్యార్థులకు నేర్చుకునే శక్తిని ఇస్తుంది, విమర్శనాత్మక ఆలోచనను పెంపొందిస్తుంది మరియు విద్యా సిద్ధాంతం మరియు వాస్తవ–ప్రపంచ అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. ఈ సింపోజియం ద్వారా, రేపటి ఆవిష్కర్తలు, సమస్య పరిష్కారాలు మరియు నాయకులను పెంపొందించడానికి PBL మా పాఠ్యాంశాల్లోకి ఎలా విలీనం చేయగలదనే దానిపై మేము అమూల్యమైన అంతర్దృష్టులను పొందామని నేను భావిస్తున్నానన్నారు.షోలాపూర్లోని ఎంఐటీ విశ్వప్రయాగ్ యూనివర్శిటీ వ్యవస్థాపక వైస్ ఛాన్సలర్ డాక్టర్ గోపాల కృష్ణ జోషి, అనురాగ్ యూనివర్శిటీలోని డీన్ ,స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ వి.విజయ్ కుమార్, RRSPBL కో–కన్వీనర్ డాక్టర్ P. సరిత CEO నీలిమబీ డాక్టర్ అర్చనా మంత్రి, వైస్ ఛాన్సలర్, డాక్టర్ విష్ణుమూర్తి, అనురాగ్ యూనివర్శిటీ సీఎస్ఈ డీన్ ముగింపు వేడుకలకు 200 మంది హాజరైన అథితిథుల్లో ఉన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయండి

**శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్) అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని, శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శనివారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకపక్క జిహెచ్ఎంసి ని మరోపక్క తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తూ అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారు.ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు ప్రతిరోజు పేపర్లలో టీవీలలో వీళ్ళ గురించి వస్తుంది కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదు సర్కిల్ 16 సర్కిల్ 15 లో టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిని టౌన్ ప్లానింగ్ అక్రమాలపై నివేదిక సమర్పించి వీళ్లను వీళ్ళపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం గారిని కోరడం పెరుగుతుంది తెలంగాణ ప్రభుత్వం జీతాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణదారుల నుంచి డబ్బులు తీసుకోవడం దేనికి సంకేతం దీని పై సమగ్ర విచారణ జరిపించి ఈ అధికారుల పై చర్య తీసుకోవాల్సిందిగా సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీ రవి కుమార్ గారికి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జిహెచ్ఎంసి కమిషనర్ గారితో మీటింగ్ అని చెప్పి సరైన సమయానికి డ్యూటీకి రావడం లేదని ఆరోపించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అంబేత్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే...

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్
- జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో భారీ ర్యాలీ ..
- పాల్గొన్న ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, వేలాది మంది కార్యకర్తలు.. అభిమానులు..







సంగారెడ్డి డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్ )అంబేత్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందేనని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డిమాండ్ చేసారు. జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో భారీ ర్యాలీ నిర్వహించారు. పాల్గొన్న ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, వేలాది మంది కార్యకర్తలు.. అభిమానులు పాల్గొనారు. ఆనంతరం అంబేత్కర్ విగ్రహాకి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ కు అపూర్వమైన గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ అంబేద్కర్ ను గొప్ప మేధావిగా గుర్తిస్తే.. బీజేపీ అవమాన పరుస్తుందని విమర్శించారు. అంబేద్కర్ ను తలచుకోవడం ఈ దేశ ప్రజల బాధ్యత..అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ అయిందని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనడం అతని బాధ్యత రాహిత్యానికి నిదర్శనమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.ఆయన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం వారి భవిష్యత్ కు బాటలు వేసేందుకు సమాన హక్కులు కల్పించాలని ఎంతో కృషి చేసారన్నారు. ఈ రోజు మోడీ, అమిత్ షా లు ప్రధానిగా, హెూమ్ శాఖ మంత్రిగా పని చేస్తున్నారంటే అది ఆ అంబెద్కర్ దేవుడి దయ వల్లనే..అంబేద్కర్ జపం కాదు దేవుడి జపం చేసుకొమ్మని అమిత్ షా అనడం బీజేపీ అహంకారపు రాజకీయాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. .బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేసి నియంతృత్వ రాజకీయాలు చేయాలని చూస్తూన్నది. అంబేద్కర్, నెహ్రు, మహాత్మా గాంధీ ల చరిత్రను, వారి త్యాగాలను నేటి తరానికి తెలియకుండా చేయాలని, చరిత్రను మార్చేసి కుట్ర చేస్తున్నారన్నారు. ఈ విషయం లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు భారత్ జోడో, భారత్ న్యాయ యాత్రల పేరుతో రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు పాదయాత్ర లు చేసి రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాజ్యాంగ విలువల గురించి చెప్పారు.రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి అంబేత్కర్ గురించి ప్రజలకు వివారిస్తుంటే బీజేపీ భయపడుతుందన్నారు. అందుకే బీజేపీ రాహుల్ గాంధీ ని అడ్డుకొని అణచివేసే కుట్ర చేస్తుంది.అందుకే బీజేపీ నేత అమిత్ షా అంబేత్కర్ ను అవమాన పరిచే విధంగా దుర్భాష లాడరు.అంబేత్కర్ ను గౌరవించుకోవడం మన సాంప్రదాయం.. మన విధి..అంబేత్కర్ ను రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రదర్శిస్తుంటే బీజేపీ ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు..బీజేపీ అంబేత్కర్ ను అవమాన పరచడమే కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విదంగా మాట్లాడుతుంది అంబేత్కర్ ను కాంగ్రెస్ అవమానపరిచిందని అంటున్నారు.అంబెద్కర్ ఆలోచన విధానాన్ని, ఆయనకు ఉన్న ప్రపంచ జ్ఞానాన్ని గుర్తించింది కాంగ్రెస్ పార్టీ అందుకే అంబెద్కర్ మొదటి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీపై పోటీ చేసి ఓటమిపాలైన కూడా ఆయనను మొదటి కేంద్ర మంత్రి వర్గంలో న్యాయ శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చి ఆయనను ఏంతో గౌరవించిందన్నారు.రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలు కూడా అంబెద్కర్ కు అప్పగించి, ఈ దేశ నిర్మాణానికి సంబంధించి గొప్ప పనిని అంబెద్కర్ కు అప్పగించి ఎంతో గౌరవించింది కాంగ్రెస్..అంబెద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా రాజీనామా చేయాల్సిందే .అందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తోంటే పార్లమెంట్ సాక్షిగా ఆయనపై బీజేపీ నాయకుకు బౌతిక దాడులు చేయడం హేయమైన చర్య. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.ఈ దేశం ఉన్నంత కాలం, ఈ రాజ్యాంగం ఉన్నంత కాలం దేశ ప్రజల గుండెల్లో అంబేత్కర్ చిరస్థాయిగా ఉంటారు..రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి దేశం యావత్తు అండగా ఉంటుందన్నారు.

# ఈ నెల 24 " సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం "గ్రంథం ఆవిష్కరణ




హైదరాబాద్ డిసెంబర్ 21 (నగరనిజం న్యూస్)శరత్ సాహితీ కళా ప్రవంతి, కరీంనగర్ తెలంగాణ సాహిత్య వేదిక, కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి సబ్బని లక్ష్మీ నారాయణ రచించిన " సబ్బని సమగ్ర తెలంగాణ సాహిత్యం " గ్రంథం ఆవిష్కరణ ఈ నెల 24 మంగళ వారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ బుక్ ఫేర్ , కాళోజీ కళా క్షేత్రం ( ఎన్టీఆర్ స్టేడియం ) లో జరుగుతుందని పుస్తక రచయిత సబ్బని లక్ష్మీ నారాయణ తెలిపారు.ఇట్టి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరియు గ్రంథం ఆవిష్కర్తగా MLC ప్రొఫెసర్ కోదండరామ్ విచ్చేసి గ్రంథం ఆవిష్కరణ గావిన్నానున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారు హాజరు అవుతున్నారు.విశిష్ట అతిథిగా బోయినపల్లి హనుమంత రావు, భారత స్వాతంత్ర సమరయోధుల కుటుంబాల జాతీయ వేదిక అధ్యక్షులు, గౌరవ అతిథిగా ప్రముఖ కవి యాకూబ్ , హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు, ఆత్మీయ అతిథిగా సంగిశెట్టి శ్రీనివాస్ సాహితీవేత్త హాజరు అవుతున్నారు. సభాధ్యక్షత ప్రముఖ కవి సంకెపల్లి నాగేంద్ర శర్మ వహిస్తారు.

# విశ్వనాథ సత్య నారాయణ " మ్రోయు తుమ్మెద" నవల ఆవిష్కరణ



హైదరాబాద్ డిసెంబర్ 21 (నగరనిజం)హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో కవిసామ్రాట్ విశ్వనాథ సత్య నారాయణ " మ్రోయు తుమ్మెద" నవలను తెలుగు విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు ఆవిష్కరించారు. విశ్వనాథ వారి మనుమలు విశ్వనాథ సత్యారాయణ, విశ్వనాథ మనోహర్ ఆధ్వర్యంలో విశ్వనాథ ఫౌండేషన్ నిర్వహణలో జరిగిన సభలో అతిథులుగా తన్నీరు శ్రీనివాసు న్యాయవాది , డా. చింతమనేని శ్రీనివాస్ , వెల్చాల కొండల్ రావు , ప్రముఖ కవి కరీంనగర్ కు చెందిన సబ్బని లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. " "మ్రోయు తుమ్మెద" కరీంనగర్ జిల్లా లోని నుస్తులాపూర్ దగ్గర ఉన్న ఒక నది పేరు, ఆ నది పేరుతో కరీంనగర్ పట్టణానికి చెందిన గొప్ప సంగీత విద్వాంసుడు పి. నారాయణ రావు జీవితం పై వ్రాయబడిన విలక్షణ మైన నవల అది. ఈ కార్యమంలో విశ్వనాథ వారసులు, పి.నారాయణ రావు వారసులు, ఆ నవల వ్రాయడానికి లేఖకులుగ ఉన్న విశ్వనాథ ప్రియ శిష్యుడు కరీంనగర్ కు చెందిన జువ్వాడి గౌతమ రావు గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. విశ్వనాథ కరీంనగర్ కేంద్రంగా 1961 సంవత్సరంలో, తను శ్రీ రాజరాజేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్నపుడు కరీంనగర్ పట్టణానికి చెందిన గొప్ప హిందూస్తానీ సంగీతకారుదు పి . నారాయణ రావు జీవితం పై వ్రాసిన గొప్ప నవల ఇది అని వక్తలు కొనియాడారు.

# విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల అద్వాయ 2కె24 ఫెస్ట్




మొయినాబాద్,21(నగర నిజం):మెనేజ్మెంట్ విద్యలో విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు అధ్యాపకుల పాత్ర ఎంతో అవసరమని నాణ్యమైన విద్యతో పాటు ప్రాక్టికల్స్ ప్రయోగాలు ఎంతో అవసరమని సీనియర్ డైరెక్టర్ హెడ్ బాలెంట్ హ్యూమన్ వెల్త్, హైదరాబాద్ కిటికల్ రివర్ అండ్ కార్పొరేషన్ అధికారి సాలమన్ దేవ్ వరం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజనగర్ చౌరస్తాలో గల విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అద్వాయ 2కె24 జాతీయ స్థాయి ఫెస్టు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు శుక్రవారం ప్రారంభం కాగా జాతీయ స్థాయిలో 35 కళాశాలల నుంచి 300 మంది విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కిబికల్ రివర్ అండ్ కార్పొరేషన్ అధికారి సాలమన్ దేవ్ వరం పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ ఫెస్టో పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడే విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. విద్యార్థుల కోసం ఫార్మాలి. ఎన్ఫార్మాలి ఏర్పాటు చేయడం ఎంతో బాగుందన్నారు. ఇందులో ఫార్మాలిలో పేపర్ ప్రజెంటేషన్, యంగ్ మేనేజర్, సర్ఫ్ టైమ్, బిజినెస్ క్విజ్తో పాటు ఎన్ఫార్మాలిలో ఇలేండ్స్, ట్రెజరాట్, డేస్పింగ్, సింగింగ్, ఐపీఎల్ బిట్టింగ్ వివిధ అంశాలపై నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాయిబాబారెడ్డి, డీన్ డాక్టర్ పద్మజ, శ్రీలత, ఏవో వెంకటాచలం, హెచ్వోడీ కన్వీనర్ డాక్టర్ పి.చక్రధర్, కోకన్వీనర్లు జీవన్కుమార్, సునీత, బి.నవీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సృజన, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ు

# ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

- శంషాబాద్ ఆర్బీ నగర్ ఎంకెఎస్ హాస్టల్ లో ఘటన
- వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న నేత అవినాష్ (19)
- అవినాష్ స్వస్థలం రాజన్న సిరిసిల్ల జిల్లా అనంతారం వాసిగా గుర్తించిన ఆర్జీఐఏ పోలీసులు






రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఆర్.బి నగర్ లో విషాదం చోటుచేసుకుంది. బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మానసిక ఒత్తిడి వల్లే ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు..మృతుడు రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన నేత అవినాష్ (19) గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన ఆర్బి నగర్ లోని ఎంకెఎస్ బాయ్స్ హాస్టల్ లో శనివారం నాడు చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం విద్యార్థి ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... రాజన్న సిరిసిల్ల జిల్లా అనంతారం గ్రామానికి చెందిన నేత వెంకటేష్ పెద్ద కుమారుడైన నేత అవినాష్ (19) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ బి నగర్ ఎంకేఎస్ బాయ్స్ హాస్టల్లో నివాసముంటూ వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ హాస్టల్ లోని తన గదిలో అవినాష్ శనివారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే కుటుంబ సభ్యులకు దూరంగా హాస్టల్లో నివాసం ఉంటూ చదువుకుంటున్న అవినాష్.... గత కొన్ని రోజులుగా మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు... మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు మృతుడి తండ్రి వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు వెల్లడించారు.

# నేలకొండపల్లిలో టిఎస్ ఆర్టీసి లాజిస్టిక్స్ (కార్గో )సేవలు ప్రారంభం




ఖమ్మం (నగర నిజం ప్రతినిది)నేలకొండపల్లిలో టిఎస్ ఆర్టీసి లాజిస్టిక్స్ (కార్గో )సేవలు ప్రారంభమైనవి.కొత్త బస్టాండ్ ఎదురుగా శనివారం నాడు ఉమ్మడి కరంనగర్-వరంగల్- ఖమ్మం జిల్లాల ఏటిఎం వి రామారావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూతెలంగాణలో అన్ని ప్రాంలాలకు మ్మము ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమైన నగరాలతో పాటు బెంగుళూరు మహారాష్ట్ర ప్రాంతాలకు అతి తక్కువ ధరలలో వేగంగా భద్రంగా పార్సెల్ కవర్స్ పంపించుకోవచ్చు అని తెలిపారు. హైదరాబాదు సికింద్రాబాద్ నగరాలలో హెూమ్ డెలివరీ సౌకర్యం కలదని తెలిపారు. నేలకొండపల్లి మండల ప్రజలు కార్గో శవాలలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం వి రామారావు ఖమ్మం కార్గో టీం లీడర్స్ కె.హరివర్మ, మునీర్ పాషా వీరభద్రం, ఏజెంట్ భాను పాల్గొన్నారు. కార్గో సేవలు కోసం 7995668185 ఈ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కాంగ్రెస్ నేత కొడిగంటి చంద్రారెడ్డి కుటుంబం

- ఇటీవలే చంద్రారెడ్డి కూతురు పూజా రెడ్డి - విజయ్ నందన్ రెడ్డి వివాహం
- వధూవరులతో కలిసి మల్లన్న స్వామిని దర్శించుకున్న చంద్రారెడ్డి కుటుంబం



రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొడిగంటి చంద్రారెడ్డి కుటుంబ సమేతంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత కొడిగంటి చంద్రారెడ్డి -యశోద దంపతుల కూతురు పూజా రెడ్డి- విజయ్ నందన్ రెడ్డి వివాహం ఇటీవల శంషాబాద్ లోని జేడీ కన్వెన్షన్ లో జరిగింది. ఈ నేపథ్యంలో నూతన వధూవరుల తో కలిసి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీశైలం మల్లికార్జున స్వామి తో పాటు భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు నూతన జంటతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నీలం రాజు కుటుంబాన్ని మానవతావాధులు ఆదుకోవాలి

- కుర్మిద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్
- మృతుని కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ బాసట



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : అనారోగ్యంతో మృతి చెందిన నీలం రాజు కుటుంబాన్ని మానవతావాదులు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కుర్మద్ద బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్ కోరారు. యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన నీలం రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలనే మానవతా దృక్పథంతో బీఆర్ఎస్ నాయకుల సహకారంతో ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్, నందివనపర్తి మాజీ ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డిల సహకారంతో ఆ కుటుంబానికి క్వింటాల్ బియ్యం, రూ.15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంది శేకర్ మాట్లాడుతూ... నీలం రాజు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కడు పేదరికంలో పుట్టిన నీలం రాజు కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్నారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబ సభ్యులకు బాసటగా నిలుస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలను బీఆర్ఎస్ తరపున ఆదుకుంటామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. నీలం రాజు కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం రాజు కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్, నందివనపర్తి మాజీ వార్డు సభ్యులు మేకం శంకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంది జంగయ్య, నీలం రవి, సురిగి రాజేష్ గౌడ్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రవీణ్, నీలం శ్రీను, గొట్టె నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పాల్మాకుల్ మోడల్‌స్కూల్‌లో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన

- ఆకట్టుకున్న విద్యార్థుల ప్రయోగాలు
- కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్







రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ మోడల్ స్కూల్ లో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు నిర్వహించిన పలు ప్రయోగాలు ఆహుతులను అలరించాయి. శనివారం నాడు శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ డి రజనీకుమారి సారథ్యంలో స్టెప్స్ పార్క్ ఇన్నోవేషన్ సైన్స్ ప్రదర్శనను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు వివిధ జిల్లాల పాఠశాలల నుండి తరలివచ్చిన విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ ప్రయోగాలు, సైన్స్ ఎగ్జిబిషన్ ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ తో పాటు పాల్మాకుల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రజనీకుమారి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సీజీఐ వైస్ ప్రెసిడెంట్ వినుమతిన్, సీజీఐ డైరెక్టర్లు కిరణ్ కుమార్, షర్మిల సికందర్, నందితా శేఖర్,సీజీఐ సీఎస్ఆర్ ఎగ్జిక్యూటివ్ వర్షా రైకోడ్, హరి, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కమురుద్దీన్, లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ చీఫ్ మేనేజర్ రాజ్ కిషోర్ తో పాటు వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ' అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు '

## పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఖాళీ స్థలం ఉంటే రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క నిరుద్యోగినికైనా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షపాతి అని అన్నారు. ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏకకాలంలో రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో సఫలమైందన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని వారు ప్రశ్నించారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీసిందన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా డబ్బులు సైతం అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ జయశ్రీ పేర్కొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి..

- సిఎం కప్ 2024 వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి..



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 21 :విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు.వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సెయింట్ మార్క్స్ స్కూల్ లో స్థానిక పోలీస్ అధికారులు, నాయకులతో కలిసి సిఎం కప్ 2024 వాలీ బాల్ టోర్నమెంట్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, క్రీడలాధికారి హన్మంత్ రావు, రూరల్ సిఐ నాగేష్, ఎస్ఐలు విఠల్ రెడ్డి, శంకర్, గిరి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న గ్రామ కార్యదర్శి పై ఎంపీడీవో కార్యాలయంలో ఫిర్యాదు

- మైనింగ్ యజమానులతో కుమ్మక్కై అమ్ముడుపోయిన రాళ్లకత్వ గ్రామ కార్యదర్శి
- గ్రామ ప్రజలకు తప్పుడు పత్రాలను అందజేత



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 21 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 286 అసైన్ భూముల్లో గత కొన్ని రోజుల కింద లావణ్య ప్రసాద్ రాజ్ మహి కన్స్ట్రక్షన్ వేగం ఇన్ఫ్రా యజమానులకు క్రషర్ నిర్మాణ పనులకు ఏమైనా అనుమతులు ఇచ్చారా అని సమాచార చట్టం కింద పూర్తి వివరాలు అడిగితే మా దృష్టికి ఎటువంటి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి ఎటువంటి పర్మిషన్ అనుమతులు ఇవ్వలేదు అని రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది హైకోర్టులో కేసు నడుస్తున్నందున అక్కడ మహి కన్స్ట్రక్షన్ సంస్థకి పంచాయతీ సెక్రెటరీ ఎన్ఓసి ఇచ్చిన కార్యదర్శి పై గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు సమయానికి గ్రామపంచాయతీ కార్యాలయానికి రావడం లేదు అలాగే ప్రజల సమస్యలు చెప్పుకుంటే నిర్లక్ష్యం చేస్తూ సమస్య పరిష్కరించకపోవడం ఎక్కువ సమయం క్రషర్ యజమానులతో బ్యాటరీ రీసైక్లింగ్ ఫ్యాక్టరీ యజమానులతో చాటుమాటున పిలుచుకొని డబ్బులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న గ్రామ కార్యదర్శి పై గ్రామస్తులందరూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిన్నారం మండలం ఎంపీడీవో కార్యాలయంలో పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగింది కార్యక్రమంలో రాళ్లకత్వ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్ఓఆర్ భూభారతి చట్టం

- రెవెన్యూ చరిత్రలో నిలిచిపోతుంది...
- సాదాబైనామా సామాన్యులకు వరం..
- గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు
- భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ ఖమ్మంలో పూర్వ వీఆర్వోల సంబరాలు....



ఖమ్మం ( నగర నిజం ప్రతినిధి)కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం రెవిన్యూ చరిత్రలో ఒక మైలురాయిగా మిగిలిపోతుందనీ, ఈ చట్టంతోనే రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ... ఖమ్మంలో విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గరికె ఉపేంద్ర రవు మాట్లాడుతూ...గత పది సంవత్సరాలుగా ధరణి అనే మహమ్మారి వలన సుమారుగా 50 లక్షల మంది భూ బాధితులుగా మారి, ప్రభుత్వ పెట్టుబడి సాయం అందక, తీవ్ర నష్టాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. మనోవేదనతో ఉన్న రైతులకు నూతన ఆర్ ఓ ఆర్2024(భూభారతి)తో రైతులకు భూ హక్కులు కల్పించుటలో, భూ సమస్యలు పరిష్కరించుటలో, స్థానికంగానే, సన్న, చిన్న కారు, దళిత,గిరిజన, నిరుపేద రైతులకు అందుబాటులోలి .... గ్రామ, మండల, డివిజన్, మరియు జిల్లా స్థాయిలలోనే 80, 90 శాతం పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించడం గొప్ప విషయమన్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం అప్పీల్ చేసుకునే విధానం స్థానికంగానే అప్పీల్ చేసుకునే విధానం సులభతరం చేస్తూ, భూ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వంగా వారిచ్చిన హామీని ఈ పకడ్బందీ చట్టం ద్వారా నిరూపించుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. సమస్త ప్రజలకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ద్వారా... న్యాయమైన, నాణ్యమైన, త్వరితగతిన సేవలు అందించుటకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయుటకు ఈ చట్టంద్వారా ప్రజల యొక్క దయనందిన జీవితంలో ఎంతో ప్రభావితం చూపే విధులను నిర్వహించుటకు గ్రామ రెవెన్యూ ఉద్యోగులను తీసుకురావటం ఒక అద్భుతం

- **నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా పూర్వ వీఆర్వోలకు పూర్వ వైభవం రావాలి...**

రాష్ట్రంలో నూతన ఆర్వోఆర్ చట్టంతో భూ పరిపాలనలో కొత్త శకం మొదలు అయ్యిందని.. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, లక్ష్మీ నరసింహులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు,నూతన ఆర్వోఆర్ చట్టం-2024 భూభారతి బిల్లు శుక్రవారం అసెంబ్లీలో పాస్ కావడం పట్ల గరికె ఉపేంద్రరావు హర్షం తెలియజేస్తూ.... గ్రామస్థాయిలో భూ రికార్డులు నిర్వహిస్తూ, ప్రభుత్వ భూములు రక్షిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కొన్ని దశాబ్దాలుగా సేవలందించి, భూ సమస్యల పరిష్కారంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రజాభివృద్ధిలో, ఎన్నికల విధుల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజలకు చేదోడువాదోడుగా ఉండి ప్రభుత్వ అధికారిగా విశిష్ట సేవలు అందించి ప్రజలలో అంతర్భాగంగా ఉన్న మాకు... మరలా తిరిగి గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంటే ఎంతో ఆనందంగా ఉండి, మనస్సు పులకరించిపోతుంది. గత కేసీఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా మాపై దుష్ప్రచారం చేసి ప్రజలకు మాకు మధ్యఅఘాదాన్ని సృష్టించి మమ్మలను చెట్టుకొకరిని ,పుట్టకొకరిని చేశారు , రెండు దశాబ్దాలకు పైగా ఉన్న మా సర్వీసును కోల్పోయాము, మా పే ప్రొటెక్షన్ కోల్పోయాము, పదోన్నతులు కోల్పోయాము, దిగువ స్థాయి పోస్టులకు పంపిస్తూ డి గ్రేట్ చేయబడ్డాము, ఎంతో మనోవేదనతో, ఆందోళన జీవితాన్ని గడుపుతున్నాం, ఇప్పుడు నేటి ప్రజా ప్రభుత్వం తిరిగి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పుతూ ...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వోఆర్ 2024 భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. చట్టాన్ని తెచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చట్ట రూప కల్పనలో రెవెన్యూ కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, భూ చట్టాల నిపుణులు భూమి సునీల్‌కుమార్, రెవిన్యూ ఎక్స్పర్ట్ వి లచ్చిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. వీరందరికీ పేరు పేరున అభినందనలు, కృతజతలు తెలుపుతున్నామన్నారు. కేంద్రీకృతంగా ఉన్న అధికారాలు కొత్త చట్టంతో వికేంద్రీకృతం కానున్నట్లుగా తెలిపారు. దీంతో గ్రామ స్థాయి,మండల స్థాయి,డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి స్థాయిలలో రెవెన్యూ అధికారులు రైతులకు, ప్రజలకు సేవలను త్వరగా అందించే అవకాశం ఉంటుందన్నారు. రెండు దశాబ్దాలకుపైగా గ్రామస్థాయి రెవిన్యూ విధులు నిర్వహించిన వీఆర్వోలకు రెవెన్యూ చట్టాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నారని, కేసీఆర్ కావాలనే తన ఉద్దేశాలు నెరవేర్చుకోవడం కోసం మాపై దుష్ప్రచారం చేసి మా ఉద్యోగాలు ఆగం చేశారని, పూర్వ విఆర్వోలకు ఎటువంటి షరతులు లేకుండా ఆప్షన్ పద్ధతిలో 5139 మందిని రెవెన్యూ శాఖలోకి తీసుకొని సర్వీస్ ప్రొటెక్షన్,పే ప్రొటెక్షన్, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో గరికె ఉపేంద్రరావు షేక్ జానీ మియా, వజ్జా మారావు,ధరావత్ భాస్కర్, నెల్లూరి లవన్ కుమార్, శీలం వెంకటేశ్వర్లు, పద్దం వెంగళరావు, దన్నూరి బాలరాజు, వాంకుడోత్ వెంకన్న, ఆంగోత్ ఉపేందర్, చిన్న వీరభద్రం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



నారాయణపేట,డిసెంబర్ 21, ( నగర నిజం ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా జడ్పిసిఈ ఓ భాగ్యలక్ష్మి అధికారులను కోరారు. శనివారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమాన్ని జిల్లా జడ్పీసిఈ వో పరిశీలించారు. ఈ పర్సనల్ లో మండల,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నార్ల కంటి రాజు యాదవ్ జన్మదిన వేడుకలు.



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 21, (నగర నిజం): కుత్బుల్లాపూర్ డివిజన్ యువజన కాంగ్రెస్ నాయకులు నార్లకంటి రాజు యదవ్ జన్మదిన వేడుకలు సందర్భంగా 125 గాజులరామారం డివిజన్ అధ్యక్షులు ఎండీ లాయక్ మరియు నియోజకవర్గ యువజన జనరల్ సెక్రటరీ దొర అరుణ్ ,బేకారి గడ్డ అధ్యకులు గఫ్ఫార్ ,అజయ్ రాకేష్ గార్లు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేపించి శాలువాతో సన్మానించి పుట్టిన రోజు శుభకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకుడు అనిల్ ను పరామర్శించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**అనారోగ్యంతో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నాయకులు అనిల్**



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు చిట్టిమిల్ల అనిల్ ను కొంపల్లి లోని శ్రీమెరు ప్రైవేటు ఆసుపత్రిలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,డిసిసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకులు చిట్టిమిల అనిల్ స్టోన్స్ రావడంతో కొంపల్లి లోని శ్రీమెరు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆసుపత్రికి వెళ్లి,వైద్యులతో మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనిల్ కు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజారు విశ్వరాజ్, తూప్రాన్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు ఉమర్,సమీర్,హరిందర్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## 60 శాతం ఉన్న బీసీల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పోరాడుత ,కులవృత్తుల అభివృద్ధి కోసం కొత్తలు చట్టాలు తెచ్చి అభివృద్ధి చెందేటట్టు పోరాటం.

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కు సన్మానం.
- శాలువాతో సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, సీనియర్ జర్నలిస్టు శివ గౌడ్, మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ ఇమాంపురం వెంకటేష్ గౌడ్ తదితరులు.



మెదక్ బ్యూరో : నగర నిజం :జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఎంపీ ఆర్ కృష్ణయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, సీనియర్ జర్నలిస్టు శివ గౌడ్, మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ ఇమాంపురం వెంకటేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పోరాడుతానని, చట్టసభల్లో ఎమ్మెల్యే ,ఎంపీ రిజర్వేషన్లు 60 శాతం ఉన్న బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించేంతవరకు పోరాటం చేస్తానని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులవృత్తుల అభివృద్ధి కోసం కొత్తలు చట్టాలు తెచ్చి అభివృద్ధి చెందేటట్టు పోరాటం చేస్తానని,పదవులు ఉన్నా లేకున్నా బీసీల అభివృద్ధి కోసం పోరాడి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం నుండి బీసీలకు చెందాల్సిన వాటా వచ్చేంతవరకు పోరాటం ఆగదని మీడియా ముఖంగా తెలిపారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



మెదక్ బ్యూరో /నగర నిజం: గవర్నర్ జీష్ణు దేవ్ వర్మ కూల్చారం మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులతో మాట్లాడనున్నారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన దృశ్య విద్యాలయం లో అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. విద్యాలయంలో వంట గది, భోజనశాల, గ్రంథాలయం , డయస్ లను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో అదికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కో-ఆర్డినేటర్' యంగ్ డైనమిక్ లీడర్ నేమూరి ఆంజనేయులు గౌడ్ పుట్టినరోజు వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్,21,(నగర నిజం): బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ యంగ్ డైనమిక్ లీడర్ నేమూరి ఆంజనేయులు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మెదక్ ఎంపీ నీ మాధవనెని రఘునందన్ రావును మర్యాదపూర్వ కలిసి పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి అనంతరం అలుపెరుగని పోరాటం చేస్తూ పార్టీ తన కుటుంబం గా అనుకోని ముందుకు సాగుతున్నటువంటి యువనేత ఆంజనేయులు గౌడ్ అని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని యొక్క ఆశీర్వాదం తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఆంజనేయులు గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు వచ్చి పార్టీ కొరకు పనిచేసి మరెన్నో ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అతన్ని అభినందించడం జరిగింది.

## విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడానికి ఫుడ్ ఫెస్టివల్ దోహదం

- చక్కటి సమతుల్యతతో కూడిన ఆహారం తీసుకోవాలి
- కుర్మిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి
- కుర్మిద్ద పాఠశాలలో పోషక ఆహారం అవగాహన సదస్సు






ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : పోషక ఆహారం గురించి విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఫుడ్ ఫెస్టివల్ చక్కగా ఉపయోగపడుతుందని కురిమిద్ద ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తు పాండురంగారెడ్డి అన్నారు. చక్కటి సమతుల్యతతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. శనివారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఆహారపు అలవాట్లు మారుతుండడం వలన అనేక అనారోగ్యాలకు గురి అవుచున్నారని అన్నారు. చక్కటి సమతుల ఆహారం తీసుకోవడం వలన అగోగ్యంగా జీవించవచ్చని, సాంప్రదాయ వంటకాలలో, చిరు ధాన్యాలలో పోషకాలు సంవృద్ధిగా ఉంటాయని అన్నారు. జంక్ ఫుడ్ మూలంగా అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని తద్వారా ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. శక్తిని ఇచ్చే ఆకుకూరలు, పప్పు దినుసులు, మాంసకృతులు మన రోజువారీ ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలని వారు తెలిపారు. విద్యార్థులు వారు తెచ్చిన వంటకాల తయారీ విధానం, అందులో లభించే పోషకాల గురించి చక్కగా వివరించారు. జొన్న రొట్టెలు, రాగి సంకటి, చిరు ధాన్యాలతో దోషలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. గులాబ్ జామూన్లు, క్యారెట్ హల్వా, సేమియా పాయసం నోరూరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వప్న, శ్రీనివాస్, అశోక్, వీరమణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

- అండర్ డ్రైనేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలి
- కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం) : అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదని కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 5 వ వార్డు భువనేశ్వర్ నగర్ కాలనీ నుండి మైత్రి సిరిపురం రోడ్డుకు జరుగుతున్న అండర్ డ్రైనేజీ పనులను స్థానిక కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పకుండా పాటించాలన్నారు. విడతల వారీగా అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. 5 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 5 వ వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కాలనీల వాసుల అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. కాలనీల వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీలో తమ వార్డు బ్రహ్మాండంగా అభివృద్ధిలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. సీసీ, డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఎంపికలో ఎంటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- అర్హులకు రేషన్ కార్డులు, పించన్లు మంజూరు చేయాలి
- మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ జానీపాష



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎండీ జానీపాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేసి రూ.5 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలన్నారు. మిగిలి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

- యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాములయ్య, కోశాధికారి డా.జగన్నాథ్
- ఇబ్రహీంపట్నంలో యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.రాములయ్య, కోశాధికారి డా.జగన్నాథ్ లు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను శనివారం ఇబ్రహీంపట్నం డివిజన్ లో అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బింగి.రాములయ్య, జిల్లా కోశాధికారి డా.జగన్నాథ్, రాష్ట్ర కమిటీ సభ్యులు సుగంధ, జిల్లా కార్యదర్శి భువనేశ్వరి, పెరిక మల్లేష్, కేజీబీవి నాయకులు విశారదలు మాట్లాడుతూ...ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28,29, 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందన్నారు. రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యారంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, విశ్లేషకులు, ప్రొఫెసర్ నాగేశ్వర్, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ తదితరులు పాల్గొంటారని తెలిపారు. కావున యుటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు నరసింహ, రవి, కిరణ్, అజ్మత్ ఖాన్, తుల్జారాం, మోతిలాల్, యాదయ్య, ధనరాజ్, గణేష్, సందీప్ తదితరులు తెలిపారు.

## ' అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు '

- పోచారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని పోచారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఖాళీ స్థలం ఉంటే రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క నిరుద్యోగికైనా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షపాతి అని అన్నారు. ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏకకాలంలో రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో సఫలమైందన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని వారు ప్రశ్నించారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీసిందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వివరించారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే గొప్ప నాయకుడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అని అన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతుభరోసా డబ్బులు సైతం అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని పేర్కొన్నారు.

## ఢప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగించుకోవాలి



- ఇబ్రహీంపట్నంలో సోమవారం ప్రారంభం కానున్న ప్రజావాణి
- ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి వెల్లడి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఇబ్రహీంపట్నం డివిజన్ కు సంబంధించిన ప్రజావాణి కార్యక్రమం ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్డీవో అనంత రెడ్డి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అనంత రెడ్డి మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల యొక్క వినతులు, ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమయం ఉదయం 10 -30 నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ విభాగం సంబంధించిన వినతులే కాకుండా ఇతర శాఖలకు సంబంధించిన వినతులు కూడా స్వీకరించబడునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ విభానికి చెందిన అధికారులులే కాకుండా ఇతర శాఖ అధికారులు కూడా పాల్గొంటారని చెప్పారు. కావున ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోగల వివిధ మండలాల గ్రామాల ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అమరేందర్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 (నగరనిజం) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాచర్ల అమరేందర్ డిమాండ్ చేశారు. భారత పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఆదేశం మేరకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాచర్ల అమరేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు. అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసి ఆయనను అవమానించిన అమిత్ షా కేంద్ర మంత్రిగా కొనసాగే నైతిక అర్హత లేదన్నారు. అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సొప్పరి రవికుమార్, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ప్రభాస్, మాచర్ల లిఖిత్, కొంగర వరుణ్, యశ్వంత్, సందీప్, శివ, కళ్యాణ్, చరణ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక
- ఇబ్రహీంపట్నంలో గణిత శాస్త్ర జిల్లాస్థాయి పోటీలు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : విద్యార్థులు గణిత శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక సూచించారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీనివాస రామానుజం జన్మదినం సందర్భంగా శనివారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్విజ్ పోటీ నిర్వహించగా కార్తికేయ జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. రెండవ బహుమతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం పొందగా, మూడవ బహుమతి కార్తికేయ డిగ్రీ కళాశాల విద్యార్థులు గెలుచుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.రాధిక క్విజ్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు గెలుపొందిన వారికి మెమెంటోలు, మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాధిక మాట్లాడుతూ... విద్యార్థులందరూ గణిత శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకొని గొప్పగా ప్రతిభ కనబరిచి రాణించాలని పిలుపునిచ్చారు. నిత్య జీవితంలో గణిత శాస్త్రానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. క్విజ్ మాస్టర్ గా గణిత శాస్త్రం విభాగం అధ్యక్షులు శ్రీకృష్ణ నిర్వహించగా, ప్రసాద్, శ్రీనివాస చారి స్కోర్ మాస్టర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్, అధ్యాపకులు డాక్టర్ డివి రావు, డాక్టర్ శంకర్, డాక్టర్ ధనరాజ్, డాక్టర్ నర్సింగ్ రావు, నరేందర్ రెడ్డి, డాక్టర్ రచన, డాక్టర్ సురేఖ అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహ
- ఇబ్రహీంపట్నంలో శత జయంతి ఉత్సవాల గోడపత్రిక విడుదల



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డిలు కోరారు. శనివారం సీపీఐ శత జయంతి ఉత్సవాల గోడపత్రికను ఇబ్రహీంపట్నంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కావలి నరసింహ, నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ... సిపిఐ 1926 డిసెంబర్ 26 న ఆవిర్భవించి అనేక పోరాటాలు చేసిందన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొని ఎంతో మందిని ప్రాణ త్యాగలు చేసిందని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిందని అన్నారు. స్వాతంత్ర్య అనంతరం దేశంలో విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తే వారి ప్రయత్నాలని తిప్పి కొట్టి దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించామని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి, భుక్తి, విముక్తి నినాదంతో గెరిల్ల దలాన్ని నడిపి 4000 మందిని ప్రాణ త్యాగం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో సిపిఐ ఎక్కడా రాజీపడకుండా రాష్ట్ర ఏర్పాటు కచ్చితంగా జరగాలని రాజి లేని పోరాటం చేసిందని అన్నారు. వచ్చిన తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారనికై సిపిఐ నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు చేస్తుందని అన్నారు. ఈ తరుణంలోనే సిపిఐ శత జయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, సీపీఐ నాయకులు మొలుగు నరసింహ, శివరాల లక్ష్మయ్య, బాలయ్య, రామకృష్ణ, బండ నరసింహ, సీతయ్య, కట్టెల మారయ్య, జంగిలి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అవినీతికి తావులేదు

- ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తాం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : కాంగ్రెస్ పాలనలో అవినీతికి తావులేదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల కేంద్రంలో నిర్వహించి మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మతో కలిసి మాట్లాడారు.. ఏడాది పాలనలోనే కాంగ్రెస్ అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. ప్రజల ఆకాంక్షల అనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ, ఎన్నో రికార్డులను తిరగరాసిందని తెలిపారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అవినీతికి తాగు లేదన్నారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. డైట్,కాస్మోటిక్ చార్జీలను పెంచిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లను సాతిరి ఏళ్లేష్, కొర్ర పాండులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాంరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కొర్ర పాండు, సాతిరి ఎల్లేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఎంపికలో ఎంటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- అర్హులకు రేషన్ కార్డులు, పించన్లు మంజూరు చేయాలి
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ రోహిణి బ్రహ్మానంద రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ తొండాపు రోహిణి బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా శనివారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ...అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని వారు కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేసి రూ.5 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలన్నారు. మిగిలి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో శ్రమదానం చేయాలి

## -కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్-

### రాజేంద్రనగర్ ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎం లో స్వచ్ఛత హీ సేవ





రాజేంద్రనగర్, డిసెంబర్ 21(నగరనిజం ప్రతినిధి):ప్రతి ఒక్క పౌరుడు సామాజిక బాధ్యతతో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేయాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పిలుపునిచ్చారు. వారంలో ఒకరోజు కనీసం రెండు గంటల పాటు కాలనీల పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలని సూచించారు. శనివారం నాడు రాజేంద్రనగర్ లోని ఐసీఏఆర్ - ఎన్ఏఏఆర్ఎం లో డాక్టర్ లక్ష్మణ్ ఆహిరే, డాక్టర్ వెంకట కుమార్ సారధ్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ 7వ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులతో పాటు సాధారణ పౌరులకు కార్పొరేటర్ శ్రమదానంపై దిశా నిర్దేశం చేశారు. కాలనీల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మెలగాలని సూచించారు. వారంలో కనీసం రెండు గంటల పాటు ప్రతి ఒక్కరు తమ కాలనీల పరిశుభ్రత కోసం శ్రమదానం చేయాలని పద్మావతి పాపయ్య యాదవ్ సూచించారు. మనం ఆరోగ్యంగా ఉండాలన్నా, మన చుట్టూ ఉన్నవాళ్లు బాగుండాలన్నా... మన పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో శ్రమదానం చేయాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో ఏదైనా సాధ్యమని అందువల్ల ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మసలుకోవాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ప్రజల చేత శ్రమదానం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తో పాటు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన 9 లండన్ కిడ్స్ అనుయల్ డే సెలబ్రేషన్స్






ఎల్.బి.నగర్/నగరనిజం: ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్లోని న్యూ పద్మా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ భవనంలో 9 లండన్ కిడ్స్ స్కూల్ అనుయల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 9 లండన్ కిడ్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ రూప సునీల్ కుమార్‌రెడ్డి ,తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రీతం ప్రమోద్ కుమార్, హాజరయ్యారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు,ఆటపాటలతో సందడి చేసి ఆహుతులను అమితంగా అలరించారు. వీటితోపాటు పిల్లలకి అలరించేలా మ్యాజిక్ షో తో పాటు ఒక మంచి కథని స్టేజి పైన చూపించడం జరిగింది. ఇటువంటి వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారుఅనుయల్ డే సెలబ్రేషన్స్ ను నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటరత్నం తో పాటు కృష్ణమోహన్ రావు ,పురుషోత్తం హజరై వారు మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి విద్యను అందించాలి అలాంటి విద్య ఎక్కడ లభిస్తుంది అనే దాని గురించి చాలా చక్కగా వివరించారు అలాగె అనుభవజ్ఞులైన అధ్యాపకులచే 9 లండన్ కిడ్స్ మంచి విద్యాబోధన అందిస్తున్న యజమాన్యాన్ని ఎంతగానో కొనియాడారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

22 ఆదివారం,డిసెంబర్,2024

## యువత డ్రగ్స్ మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలి..

### పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి,

### పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి




ఎల్బీనగర్ /నగరనిజం: హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డు జలవిహార్ దగ్గర నిర్వహించిన డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ 2కెరన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా పద్మ భూషణ్ కోడూరు ఈశ్వర వర ప్రసాద రెడ్డి, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..డ్రగ్స్ మానవ జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో వివరించారు.యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, అవి వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా పెనుముప్పుగా మారతాయని తెలిపారు.తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పిల్లలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేయించే ముఠాలు, అక్రమ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు.పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ సహా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణా విద్య సమితి చేస్తున్న ప్రయత్నం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి అధ్యక్షులు పెండెం తారక్ గౌడ్ , రవి, గణేష్, అశోక్, మంత్రి రాజబాబు,సంతోష్ నాయుడు , మహేందర్ నాయుడు మరియు వివిధ కళాశాలలకు చెందిన 5 వేల మంది విద్యార్థులు, యువకులు, , ప్రముఖులు, తదితరులు, పాల్గొన్నారు.

## జయించు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మన్సూరాబాద్/నగరనిజం : జయించు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ బి. జార్జ్, రత్న గ్రేస్ కుమారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు మనసురాబాద్ లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా స్పెషల్ సాంగ్స్, గీతాలాపన, స్క్రిప్స్, ఆటపాటలు, పేద పిల్లలకు బట్టల పంపిణీ, కేక్ కటింగ్ ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా బాల నగర్ లోని న్యూ జేరుషలేం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవరెండ్ డి పరంజ్యోతి, రెవరెండ్ డి. రెబిక, ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ బిషప్ ఎమ్.ఎస్ దయానంద్ పాల్గొని చక్కని ఉపమానాలతో సువార్తను అందించారు. ఈ సందర్భంగా జయించు మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రత్న గ్రేస్ కుమారి మాట్లాడుతూ గత 18 ఏళ్ల నుండి ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలు ఇంతే ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ యేసు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ కరుణమాడి దయ ఇలాగే మా పై ఉంటే ప్రతి సంవత్సరం ఇదే విధంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దైవ జనులు, దైవ సేవకులు, విశ్వాసులు, కాలనీ వాసులు, పిల్లలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనధికార కట్టడాలపై కొరడా ఝులిపించిన మున్సిపల్ అధికారులు















పెద్దఅంబర్పేట్, డిసెంబర్ 21 (నగరనిజం): పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీలో శనివారం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలను మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సర్వే నెంబర్ల లో మున్సిపల్ అధికారులు శనివారం సీజ్ చేశారు. అక్రమ కట్టడాలు చేపడుతున్న వారికి అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణదారులు పనులు ఆపకపోవడంతో అధికారులు ఆయనిర్మానాలను సీజ్ చేసి తొలగించారు.పెద్దఅంబర్పేట్ గ్రామం సర్వేనెంబర్ 230,231లో గల శ్యాంసుందర్ రెడ్డి షెడ్, సోనాలిక ట్రాక్టర్స్ గోడౌన్, అదే సర్వే నంబర్లో గల శ్రీనివాసరావు షెడ్, కుంట్లూరు గ్రామం లోని సర్వేనెంబర్ 240 లో గల బద్దం జంగారెడ్డి గోడౌన్, గౌరెల్లి గ్రామంలో గల సర్వేనెంబర్ 191 లోపల పురం స్వర్ణలత బిల్డింగ్, ఇతర అక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు సీజ్ చేసి కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ గర్వించదగ్గ మేధావి అంబేద్కర్

### అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

### అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి

### దొమ్మాటి శివకుమార్ , దళిత జర్నలిస్టుల ఫోరమ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు



నగర నిజం, హైదరాబాద్:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్పై కేంద్ర హోంమంత్రి అమిత్షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని దళిత జర్నలిస్టుల ఫోరమ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని, ఏడు జన్మలకు పుణ్యం వస్తుందని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం తన అహంకారానికి నిదర్శనము అన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు మీకు లేదని, అంబేద్కర్ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## హింధు మనోభావాలను దెబ్బతీయొద్దు

### చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్రెడ్డి

### తోల్కట్ట లో హనుమాన్ దేవాలయంలో విగ్రహ సామాగ్రిని పాడేసిన దుండగులు





మొయినాబాద్ డిసెంబర్ 21 (నగర నిజం)హింధూ మనోభావాలను దెబ్బతీయకుండా అందరూ కలిసి ఉండాలని ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిని కఠినంగా శిక్షించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే. కె.ఎస్. రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీరామనగర్ ప్రభాకర్రెడ్డిలు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం తోల్కట్ట సమీపంలో గల హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం రాత్రి హనుమాన్ విగ్రహాన్ని, పూజా సామాగ్రిని గర్భగుడి నుంచి బయట పడేశారు. సమాచారం తెలుసుకున్న మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి శనివారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకుని. ఎలాంటి అల్లర్లు, గోడవలు కాకుండా అందరికి నచ్చజెప్పారు. ఈ సందర్భంగా తోల్కట్ట గ్రామస్తులు బీజేపీ నాయకులు మధ్యాహ్నం 12 గంటలకు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఆ సమయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి, బీజేపీ నాయకులు రత్నం, ప్రభాకర్రెడ్డిలు అక్కడకు చేరుకున్నారు. రోడ్డుపై కొద్ది సేపు ధర్నా నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు వారికి నచ్చజెప్పి 2-3 రోజుల్లో దుండగులను పట్టుకొని కేసులు నమోదు చేస్తామని తెలపడంలో ధర్నాను విరమించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి మాట్లాడుతూ హింధూ మనోభావాలు దెబ్బతీయకుండా ఇలాంటి సంఘటనలు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. తోల కట్ట మాజీ సర్పంచ్ శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ కమిటి చైర్మన్ అంజయ్యలు మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి ఈ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం హనుమంతుడి పూజ ఉండడంతో కొందరు ఆలయానికి వచ్చి చూడగా విగ్రహం, సామాగ్రి బయట వేసి ఉండడంతో గ్రామస్తులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. పోలీసులు అక్కడకు చేరుకొని నచ్చజెప్పినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంజన్కుమార్ గౌడ్, ప్రకాష్ గౌడ్, కె.ఎస్.రత్నం, ప్రభాకర్రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.నిందితులను త్వరలో పట్టుకుంటాం- సిఐ పవన్కుమార్రెడ్డి.తోల్కట్టలో జరిగిన సంఘటనలో నిందితులను త్వరలో పట్టుకునేందుకు పరిశోధన చేస్తున్నాము. శుక్రవారం రాత్రి తోల్కట్ట హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని దుండగులు హనుమాన్ విగ్రహం, పూజ సామాగ్రిని బయట పడేశారు. నాయకులకు, గ్రామస్తులకు నచ్చజెప్పి ఎలాంటి గోడవలు జరగకుండా త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీఐ శ్రీధర్, షాబాద్ సీఐ కాంతారెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.



NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE